THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 277 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 9-1-1952 వెల 1 అణా, హాలీ 0-1-2

"ఆగ్నేయాసియా దేశాలపై దురాక్రమణజరిపితేసహించం"

ఈశాన్యచైనాపై అమెరికా యుద్ధవిమానాలదాడులు

20 మందివరకూ గాయపడ్డట్లు పెకింగ్ రేడియో ప్రకటన

హాంకాంగ్, జనవరి 7 ఎనిమిది అమెరికన్ 5 "థండర్ జెట్" విమానాలు నిన్నను ఈశాన్య చైనామీద దాడి చేశాయని న్యూ చైనా వార్తాసంస్థ ఈవేళ ఆరోపణ చేసింది ఈ విమానాలు వియోపుంగ్ రాష్ట్రంలోని ఛియాన్ 5 పట్టణంమీద 14 బాంబులు వేశాయని, ఆ ప్రాంతాలిగింటిలో 11 బాంబులు రైల్వేస్టేషన్ 5 మీద పడి పేలగా 8 గుడు రైల్వే కార్మికులు గాయపడ్డారనీ 870 మీటర్ల మేరి రైల్వే పాడైపోయిందనీ న్యూ చైనా వార్తాసంస్థ ప్రకటించింది అదేరోజున మరికొంతిసేపటికి ఫిషుట్సు దగ్గర కూడా కొన్ని విమానాలు ప్రత్యక్షమై కొరియాదిక్కుగా మరలిపోయాయట

డిసెంబరు నెల చివర వారంలో అమెరికన్ విమానాలు ముంచూరియా మీద అనేకపర్యాయాలు దాడిచేశాయని ఆరోపిస్తూ కమ్యూనిస్టు వార్తాసంస్థ ఈ క్రింది వివరాలను వెల్లడించింది —

డిసెంబరు 26 వ తేదీన పిఫింట్టో, కూఫియాటన్ అనే రెండు గ్రామాలమీద ఒక శత్రువిమానం దాడిచేసి 4 బాంబులు వేసింది ఈదాడిలో 8 మంది గాయపడ్డారు, 8 ఇళ్లు ధ్వంసమైనవి, 2 కంచరగాడిదలు చచ్చిపోయాయి అదేరోజున ఈ విమానమే ఆయింగ్‌కు వైరుతిదిశగా టాటుంగ్ కొమీద ఎగురుతూ ఒక దివిటీ కిందపడవిసిరింపట.

డిసెంబరు 31 వ తేదీ శత్రుపక్షానికి చెందిన ఒక బాంబరు విమానం దెంఛియాబుమీద ఒక బాంబు వేయగానే మరొకటి ఇట్టి ఇళ్లు ధ్వంసమైనాయట

చైనాను హెచ్చరించడం అవసరమనిచర్చిల్‌సూచన

వాషింగ్టన్‌లో త్వరలో పశ్చిమ అగ్రరాజ్యాల సంప్రతింపులు

వాషింగ్టన్, జనవరి 6 ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు చైనా దురాక్రమణ జరిపిస్తున్నట్లయితే, తాము ఊరుకోనేది లేదని, హెచ్చరిక చేస్తూ, అమెరికా, అమెరికా మిత్రరాజ్యాలూ సంయుక్తంగా ఒక ప్రకటన చేయాలని ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్ అధ్యక్షుడు ట్రూమన్‌కు ప్రతిపాదన చేయదలచినట్లు తెలుస్తున్నది

చైనా సైన్యాలు ఇండోచైనా, మలయా, పరాయి పరిహద్దులవద్ద కేంద్రీకరించబడుతున్నాయని ఇటీవల బయలుదేరిన వదంతులు పాశ్చాత్య రాజ్యాలను చాలా కలవరపెట్టాయి

ఆసియాలో కమ్యూనిస్టులు దురాక్రమణకు దిగితే వారిని ప్రతిఘటించటంలో అమెరికా తమకు ఎంతవరకు సహాయపడుతుందీ అనేది స్పష్టంగా తెలుసుకోవాలని బ్రిటన్ ఫ్రాన్సులు ఆతురపడుతున్నాయి అమెరికా యింతవరకు ఈ విషయమై ఇదమిద్దమని ఏదీ చెప్పడానికి నిరాకరిస్తూవచ్చింది కాని చర్చిల్ ఈ సారి అమెరికా కైఖరి యేమిటో అంతు తేలేవరకు వదలిపెట్టదలచుకోలేదని తెలుస్తున్నది

అమెరికా కైఖరి యింతవరకు సందిగ్ధంగానే వున్నప్పటికీ, ఇప్పుడు మాత్రం అల్లాలేదు ఇటీవల రష్యా విదేశాంగ కార్యదర్శి విషిన్స్కీ ఆగ్నేయ ఆసియా విషయమై పారిస్‌లో చేసిన ప్రకటనవల్ల, అమెరికా మనస్సుప్పుడు బ్రిటన్ ఫ్రాన్సుల అభి

(2-వ పేజీ చూడుడు)

అమలాపురం నుంచి శ్రీ రామభద్రరాజుగారి ఎన్నిక

ఆంధ్రలో ప్రజాపార్టీకి మరొక స్థానం

మద్రాసు, జనవరి 8 అమలాపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు దాదాపు 50 వేల ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు వీరి ప్రత్యర్థి రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు వీరు 1937 నుంచీ రాష్ట్ర అసెంబ్లీలో అమలాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి వున్నారు

ఇదే నియోజకవర్గంలో రిజర్వుడు స్థానానికి షెడ్యూల్డు క్యాస్టు ఫెడరేషను అభ్యర్థి బి అప్పలస్వామిగారు ఎన్నికైనారు ఈస్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి పండు లక్ష్మణస్వామిగారు, సోషలిస్టు అభ్యర్థి పి వైశ్యేశ్వరరావుగారు పోటీచేశారు (పి టి ఐ)

తమిళనాడులో మరో కాంగ్రెసు విజయం

మద్రాసు, జనవరి 8 రామనాథపురం జిల్లా ఎదిరికోట్టయి శాసనసభ నియోజకవర్గంలో, కాంగ్రెసు అభ్యర్థి ఆర్ కృష్ణస్వామి గెలుపొందారు వీరితో పోటీచేసిన ముగ్గురు అభ్యర్థులకు డిపాజిట్ పోయింది

ఆర్ కృష్ణస్వామి (కాం)	18989
ముత్తురామాంజం (స్వ)	12780
రామస్వామి నాయకర్ (సో)	2690
చొక్కలింగం పిళ్లై (స్వ)	1791
సుబ్బరాజ (స్వ)	767

కడపటి ముగ్గురికి డిపాజిట్ పోయింది

ఉలూందూరు పేటలో కాంగ్రెసు గెలుపు

దక్షిణ ఆర్కాటు జిల్లా ఉలూందూరు పేటెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి కందస్వామి పడయాచి గెలుపొందారు పలనిస్వామి (సోషలిస్టు) సి వలేశగౌండర్ (తమిళ నాడు టాయిలర్స్ పార్టీ) ఓడిపోయారు

ఫాలఘాట్ - స్వతంత్ర అభ్యర్థి

పాలఘాట్ నియోజకస్థానంనుంచి స్వతంత్ర అభ్యర్థి కె రామకృష్ణన్ ఎన్నిక అయినారు

ఆయనకు 26469, కాంగ్రెస్ అభ్యర్థి పి వాసుమీనన్ కు 14342 ఎం ఈశ్వర మీనన్ (స్వ) 2484, ఆర్ వి కర్మ (స్వ) 3260 వోట్లు వచ్చినవి చివరి ఇద్దరికీ డిపాజిట్లు పోయినవి

కర్నూలు పార్లమెంటు ఓట్ల లెక్కింపు

కర్నూలు పార్లమెంటు సీటు ఓట్ల లెక్కింపు 9 వ తేదీనిలో ప్రారంభ మౌతుంది

దురాక్రమణచర్యకు సోవియట్ నిర్వచనం

పారిస్, జనవరి 7 "దురాక్రమణ"ను నిర్వచిస్తూ సోవియెట్ యూనియన్ ఈ రోజున జనరల్ అసెంబ్లీ లీగల్ కమిటీలో ఒక తీర్మానం ప్రవేశపెట్టినది మరొక దేశంపై యుద్ధం ప్రకటించే దేశము, మరొక దేశంపై దాడికి తన సాయుధ బలాలు పంపిన దేశము, యుద్ధప్రకటన చేయకుండా అట్ట చర్య జరిపే దేశము "దురాక్రమణపరు"లని సోవియెట్ యూనియన్ తీర్మానంలో పేర్కొనినవి ఈ క్రింద సూచించిన ఇతర చర్యలు కూడా "దురాక్రమణ" చర్యలని తీర్మానంలో ఉన్నది (1) ఇతర దేశాలపై బాంబులు వేయడము యితర దేశాలకు చెందిన కాలబలాలైనా, విమానాలపైనా దాడి జరపడము (2) అనుమతి పొందకుండా ఇతర దేశాలలో ప్రవేశించడము అనుమతింపబడిన కాలపరిమితి ముగిసిన తరువాతకూడా ఇతర దేశాలలో నిలచి ఉండడము (3) ఇతర దేశాల సముద్రతీరంపైనా, రేవులపైనా దిగ్బంధన చర్యలు జరపడము (4) ఇతర దేశాలపై దాడికి తన భూభాగంలో ఏర్పాటు చేయుచున్న దళాలకు తోడ్పడడము అట్టి సాయుధదళాలకు తోడ్పడబడని అయా దేశాలు చేసే అభ్యర్థనలను నిరాకరించడము

ఈజిప్ట్ స్టెర్లింగ్ నిలవల విడుదల

ఏడాదికి యాభైలక్షలుమాత్రమే ఖర్చుపెట్టడానికి బ్రిటన్ సంకల్పం

లండన్, జనవరి 7. ఈజిప్టు తాలూకు స్టర్లింగు నిల్వలను బ్రిటన్ సాలుకు 5 మిలియన్‌లకన్నా ఎక్కువ తెల్లించరాదన్న నియమాన్ని ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది ఈజిప్టు సాలుకు 10 మిలియన్‌ల చొప్పున విడుదల చేయవలసిందని అడిగింది

1951 లో చేసుకొన్న ఒప్పందం ప్రకారం ఈజిప్టు బ్రిటన్‌ను సాలుకు 15 మిలియన్‌ల స్టెర్లింగును విడుదల చేయవలసిందని 4 మిలియన్‌ల స్టెర్లింగును పెట్రోలియం పరుకులద్వారా తెల్లించవలసిందని కోరినా అందులో అధర్మం ఏమీలేదు 1951 ఒడంబడిక ప్రకారం బ్రిటన్ అతి తక్కువలను మన్నించవలసి వుంది అయితే ప్రస్తుతం తెల్లింపుల విషయమై తోచిన విషమ పరిస్థితిని దృష్టిలో వుంచుకొని బ్రిటన్ ఈ విడుదలలను ప్రస్తుతానికి పంక్షేపించుకోదలస్తున్నది

కమ్యూనిస్టేతర దేశాల సైనిక, ఆర్థికవ్యవహారాలు

ట్రూమన్-చర్చిల్ సంప్రదింపులు: ఉత్పత్తి పరిశీలనకు ప్రత్యేక కమిటీ

వాషింగ్టన్, జనవరి 7: కమ్యూనిస్టేతర దేశాల రక్షణకు సంబంధించిన సైనిక, ఆర్థిక వ్యవహారాలమీద ప్రెసిడెంట్ ట్రూమన్, బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు రెండుపార్శ్వ రహస్య సమాలోచనలు జరిపారు రక్షణాపరాల ఉత్పత్తి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించే నిమిత్తం అమెరికా రక్షణ పన్నాహాల శాఖాధిపతి చార్లస్ విల్సన్, బ్రిటిషు సేనాధిపతి జనరల్ లార్డ్ షెర్వెల్‌లతో ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించటానికి వారు నిశ్చయించారు

వారు రేపు ఉదయం తిరిగి సమావేశమవుతారు

మొదటి సమావేశం 70 నిమిషాలు జరిగింది అందులో ఆర్థిక వ్యవహారాలు చర్చించబడినవి 95 నిమిషాల సేపు జరిగిన రెండవ సమావేశంలో ఉభయ నాయకుల సైనిక సలహాదారు కూడా పాల్గొన్నారు పశ్చిమ యూరప్ రక్షణలో జర్మనీ నిర్వహించవలసిన పాత్రనూ, యూరప్ సైన్య నిర్మాణంమీదనూ చర్చ జరిగినట్లు తెలుస్తున్నది

ఆంగ్లో అమెరికన్ విభేదాలు

ఈ సంప్రదింపుల్లో చర్చిల్, ట్రూమన్‌లు కమ్యూనిస్టేతర దేశాల రక్షణ పన్నాహాలమీదనే గాక, ప్రధాన ప్రపంచ సమస్యలమీద అమెరికా, బ్రిటన్‌లకు గల అభిప్రాయ భేదాలను పరిష్కరించటానికి కూడా ప్రయత్నిస్తారని భావించబడుతున్నది.

సమావేశ ప్రచర్చ నీయాంశాలలో కొరియా, మధ్యప్రాచ్యాలు వున్నవి అయితే ఆగ్నేయాసియా సమస్యకే ఇప్పుడు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలుస్తున్నది (అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఆగ్నేయాసియా సమస్యపై త్వరలోనే వాషింగ్టన్‌లో చర్చలు జరపబోతున్నట్లు తెలియవచ్చింది)

అట్లాంటిక్ సైనిక వ్యవస్థలో అధిపతులను నియమించట మన్నది ఉభయ నాయకుల్ని ఎదుర్కొంటున్న సమస్యల్లో క్లిష్టమైనదని భావించబడుతున్నది అట్లాంటిక్ రంగానికంతటికీ ఒక అమెరికన్ సేనానీ, బ్రిటన్ పరిసర ప్రాంతాలలో ఒక బ్రిటిషు సేనానీ నియమించటం జరగవచ్చునని తెలుస్తున్నది.

కొరియా సమస్యపట్ల అమెరికా వైఖరి

పెకింగ్ రేడియో ఆరోపణ

హాంకాంగ్, జనవరి 7: "కొరియాలో మూకుమల పౌరశ్యాలను పూర్తిగా వదులుకొని కొరియా అంతర్జాతీయ వ్యవహారాలలో తమకు యథేచ్ఛగా జోక్యం కల్పించుకోనిస్తే తప్ప శీఘ్రమే యుద్ధవిరమణ రాయకారాలు మూసివేస్తామనీ, పెద్దఎత్తున మళ్లీ యుద్ధానికి ఉపక్రమిస్తామనీ అమెరికనులు బెదిరిస్తున్నారు" అని కమ్యూనిస్టు చైనా వార్తాసంస్థ ఈవేళ ఆరోపణచేసింది

"కమ్యూనిస్టులు ఈ బెదిరింపులకు లొంగక తిక్కుణమే ఆ ప్రతిపాదనలను తిరస్కరించి వేళారు పోతే, యుద్ధఖైదీలను మార్చుకోవటం విషయంలో వారుచేసిన ప్రతిపాదనల పొరాంశం ఏమిటయ్యా అంటే, కమ్యూనిస్టు లేమో తమవద్దనున్న ఖైదీలనందర్నీ నిర్నిబంధంగా విడిచిపెట్టేయ్యాలీ, కాని తాము మాత్రం నిర్బంధితులైన కమ్యూనిస్టులలో కొద్దిమందిని మటుకు విడిచిపెట్టి తక్కిన అందర్నీ తమ స్వాధీనంలోనే వుంచుకొంటారట కమ్యూనిస్టులు ఇందుకు ఎప్పుడూ ఒప్పుకోరు ఖైదీలనందర్నీ ఏకమొత్తంగా బదిలీచేసుకోవాలనికమ్యూనిస్టులు వాదిస్తున్నారు"

కొరియా యుద్ధవిరమణ సంప్రతింపులు

పరిస్థితిలో మార్పేమీలేదు

టోకియో, జనవరి 8: కొరియా యుద్ధవిరమణ సమావేశాలలో నేడు గూడా అభివృద్ధి ఏమీలేదని సమితి ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ విలియం సుల్కోల్స్ ప్రకటించారు

అమెరికన్ అధ్యక్షసైన్యం తాలూకు ఉద్యోగులు నిన్న హాన్ నదీ లోయ ప్రాంతంలో జరిగిన దాడులు ఎదురుదాడులనుగూర్చి కొన్ని వివరాలు వెల్లడిచేశారు రెండు వర్గాలవారు ఈ దాడులు జరిపారు, అయితే కమ్యూనిస్టులు 10 కోశాలక్రింద తాము వశపరచుకొన్న ప్రాంతాన్ని సంరక్షించుకొన్నారు

కృష్ణ నీటిమట్టం

ఈ రవివారం తేదీ ఉదయం, విజయవాడవద్ద కృష్ణానది, అనకట్టకు 84 అడుగులు పైగా ప్రవహిస్తోంది

ఫోలట్ కాగితం పైనంబరు: వోటింగురహస్యంబయటపడదు

ఎలెక్షను కమిషను వివరణ

న్యూఢిల్లీ, జనవరి 7 వోటరు వుయిచ్చే బాలట్ కాగితం వరుస నంబరును పోలింగు ఆఫీసరు వోటర్ల పటికపై వ్రాయాలని చేయుకోవలసివున్నది ఈ పద్ధతివల్ల రహస్య పోటింగుపద్ధతి భంగం కలుగుతుందనే, భయం నిరాధారమని, తెలుపుతూ ఎలెక్షను కమిషనువారు నేడు ఒక ప్రకటన చేస్తున్నారు

ఈ ప్రకటనలో ఇలా వున్నది ఎన్నికల దరఖాస్తును విచారించడానికి యోగ్యతే ఎన్నికల ట్రిబ్యూనల్ సంగతులన్నీ తెలుసుకొనితీరాలనీ పరిశీలించి పరిష్కరించవలసి వస్తుంది కాని వోటర్ల పటికపై వోటరు కిచ్చిన బాలట్ కాగితం వరుసనంబరు వేస్తున్నారు బాలటు కాగితాల వరుస నంబర్లు వున్న వోటర్ల పటికను పోలింగు అయిపోయిన వెంటనే పోలింగు ఆఫీసరు సీలుతోను, అభ్యర్థుల ఏజంట్ల సీళ్లతోను సీలుచేయాల్సి వున్నది చట్టము ననుసరించి కోర్టు కాని లేదా ఎలెక్షను ట్రిబ్యూనలు కోరినప్పుడే సీలుచేసిన ఈ ప్యాకెటును తెరవ వీలవుతుంది ఒక వోటరు ఏఅభ్యర్థికి వోటుచేశాడో పోలింగు ఆఫీసర్లుగాని, ఇతర ప్రభుత్వోద్యోగులు గాని కనిపెట్టవీలులేదు ఎందువల్ల నగా, ప్రతి బాలెట్ పెట్టెను పోలింగు అయిన వెంటనే సీలుచేస్తారు వోట్లను లెక్కపెట్టే సమయమునకే తెరుస్తారు పోలింగుఆఫీసరే వోట్లు లెక్కపెట్టే అధికారి అయినప్పటికీ తన పోలింగుస్టేషను బాలట్ పెట్టెలనే ఆయనలెక్కించే అవకాశంలేదు ఏదియెట్లావున్నా పోలింగు సమయమున వోటరుకుయిచ్చే బాలట్ కాగితం వరుస నంబరును అతడు జ్ఞాపకంపెట్టుకోగలగడం అసంభవము బాలట్ కాగితంపై వరుసనంబర్లుగల వోటర్ల సీళ్లు పట్టికలను కోరువారుగాని, ఎలెక్షను ట్రిబ్యునల్ గాని కోరనియెడల ఒక సంవత్సరమైన తరువాతి సీళ్ళు తెరవకుండా తగలబెట్టుతారు గనుక బాలట్ కాగితాలపై వరుసనంబర్లు వేసేదంతా మాత్రం చేత రహస్యవోటింగు పద్ధతిగాని, ఇష్టమువచ్చినవారికి వోటు చేసెంగుకు వోటరుకుగల స్వేచ్ఛకుగాని భంగం కలుగదు.

కమ్యూనిస్టేతర దేశాల సైనికేతర సహకారం

ఆగ్నేయాసియా సమస్యపై త్వరలో చర్చలు

(అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఆగ్నేయాసియా సమస్యపై త్వరలోనే వాషింగ్టన్‌లో చర్చలు జరపబోతున్నట్లు తెలియవచ్చింది)

అట్లాంటిక్ సైనిక వ్యవస్థలో అధిపతులను నియమించట మన్నది ఉభయ నాయకుల్ని ఎదుర్కొంటున్న సమస్యల్లో క్లిష్టమైనదని భావించబడుతున్నది అట్లాంటిక్ రంగానికంతటికీ ఒక అమెరికన్ సేనానీ, బ్రిటన్ పరిసర ప్రాంతాలలో ఒక బ్రిటిషు సేనానీ నియమించటం జరగవచ్చునని తెలుస్తున్నది.

ఏలూరు, గుంటూరు జిల్లాలలో ఎన్నికలు

అన్ని నియోజకవర్గాల్లోనూ పోలింగు చురుగ్గా సాగుతున్నది

మద్రాసు, జనవరి 8 35 లక్షలమంది ఓటర్లుగల 10 పార్లమెంటు 47 శాసనసభా నియోజకవర్గాలలో, యీ ఉదయం పోలింగు ప్రారంభమై చురుకుగా సాగుతున్నది ఈ నియోజకవర్గాల భూభాగం విస్తీర్ణ 20 వేల చదరపు మైళ్ళు 10 పార్లమెంటు నియోజకవర్గాలనుంచి 10 మంది, 47 శాసనసభ నియోజకవర్గాలనుంచి 52 మంది సభ్యులు ఎన్నిక అవుతారు

దక్షిణాదివారు కోయంబత్తూరులో, చాలామంది స్త్రీలు విలువైన చీరలు ధరించి పోలింగు ప్రారంభమవడానికి ఎంతో ముందుగానే వచ్చి క్యూలో నిలబడ్డారు చలిగాలితీవ్రంగా ఉన్నా లెక్కచేయకుండా ఓటర్లు, పోలింగు ఆఫీసర్లు కాకపూర్వమే రాపాగారు

కోయంబత్తూరులో 80 యేండ్లు నిండి ముదుసలి, యిరుసు పొరుసు వారిసహాయంతో పోలింగు కేంద్రానికి ఓటు చేయడానికి వచ్చింది ఓటుచేయడానికి సహాయపడిన పోలింగు ఉద్యోగిని "నీకడుపుచల్లగానూ, అనేకమంది బిడ్డల తండ్రివి కావాయవా" అని దీవించింది

కాకినాడ్లో కేంద్రమైన విశాఖపట్టణంలో మంచు చలిగాలి విపరీతంగా ఉండడంచేత, ఉదయంలో పోలింగు హడావిడి అట్టేలేదు కాని మధ్యాహ్నం నుంచి చురుకుగా సాగుతోంది సుగుఓటర్లకంటే ఆడఓటర్లే యెక్కువగా ఉన్నారు

ఉత్తరాన గుంటూరు పడమర మెంగుటూరు ప్రాంతాలనుంచి, దక్షిణాన విట్టియాపురం నుంచి వచ్చిన వార్తలనుబట్టి పోలింగు చురుకుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది

విశాఖపట్టణం

విశాఖ పార్లమెంటు స్థానానికి, 9 శాసనసభ స్థానాలకు, ఉదయం 7 గంటలకు పోలింగు ప్రారంభమైంది ఉదయం చలిమంచు కొంచెం ఎక్కువగా ఉండంచేత పట్టణంలో 110 పోలింగు బూతులలోను, అనేకచోట్ల పోలింగు మందకొడిగా ఉన్నది మగ ఓటర్లకంటె స్త్రీ ఓటర్లే ఎక్కువ కనుండి పోలింగుకు వస్తున్నారు కోట ప్రాంతంలో కొన్నిచోట్ల ఓటింగు చురుకుగాఉన్నది పారవద నియోజకవర్గానికి చెందిన మలకాపురం ప్రాంతం కార్మిక ప్రాంత మవడంచేత పోలింగు అక్కడ గూడా చురుకుగా ఉన్నది

తగినంత పోలీసు బందోబస్తు యేర్పాటు చేయబడింది పోలీసు ఓట్లు పోలింగు జరిగే ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నారు

అనకాపల్లి

అనకాపల్లిలో ప్రశాంతి వాతావరణంలో, యీ ఉదయం సరిగా 7 గంటలకు పోలింగు ప్రారంభమైంది కొన్నిచోట్ల పోలింగు ఆలస్యంగా 8-30 గంటలకు మొదలైంది అన్నిచోట్లా ఓటర్లు అత్యుత్సాహంతో ఓటు చేయడానికి వడుతున్నారు విశాఖ పార్లమెంటు అనకాపల్లి శాసనసభ స్థానాలకు ఓటలెక్కింపు 10 వ తేదీన ప్రారంభమౌతుంది

చీరాల

గుంటూరు పార్లమెంటు స్థానానికి యీ నియోజకవర్గం శాసనసభ స్థానానికి యీ ఉదయం 7 గంటలకు పోలింగు ప్రారంభమైంది కొన్ని బూతులలో పోలింగు ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది ఆడవాళ్ళు ఓటుచేసేచోట క్యూపద్ధతిలేదు పోలింగు ప్రారంభమవడానికి కాలా ముందుగానే, ఓటర్లు-స్త్రీలు పురుషులు-కాలా మందిపోలింగు బూతులకు రాపాగారు. పోలింగు కొన్నిచోట్ల చాలా చురుకుగాను మరి కొన్నిచోట్ల కొంత మందకొడిగాను సాగుతున్నది

గుంటూరులో పోలింగ్

గుంటూరు, జనవరి 8: ఈ పార్లమెంటరీ నియోజకవర్గంలో మొత్తం 3,64,000 వోటర్లు తమ వోటుహక్కును వేసు వినియోగించ వారంభించారు. చాలా 'పోలింగ్ బూత్'లలో పోలింగ్ నిర్ణీత కాలానికి ½ గంట మొదలు 1½ గంటల వరకూ ఆలస్యంగా ప్రారంభమైంది ఓట్లు వెయ్యటమైనా యింతవరకు చురుకుగా జరగటం లేదు కొన్నికొన్ని 'పోలింగ్ బూత్'ల ఎదుట ఎందరో స్త్రీలు పురుషులు పొడుగాటి 'క్యూ'లలో నిలబడివున్నారు. ఈ ప్రాంతంలో కొయ్యతో చేసిన బాలెటు పెట్టెను

(2 వ పేజీ చూడుడు)



గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య శు॥ త్రయోదశి
1952 సం॥ జనవరి 9 బుధవారం
బు॥ త్రయోదశి తెల 28 లోపు ప12 59
వర్జ్యం లే 7-14 ల 9 1 వ
శు॥ చతుర్దశి జనవరి 10 గురువారం
శు॥ చతుర్దశి 24-0దుగ పర-45 వర్జ్యం
లే 1-11 ల 2 58 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు చిరునామాలు మార్చుకోవడానికి పదహారు
అణాలు తక్కువ మనీఆర్డరు కలిగి లా
కొదలుకు పనిచేయుటకు బదులుకు
కరపత్రకర్తకు కోల్డ్ (వ్యవహారము)

ఖర సం॥ పుష్య శు॥ త్రయోదశి
బు ధ వా రం

అమెరికా సహాయం

దేశ అభివృద్ధికై నిర్వహింపదలచిన ప్రాజెక్టుల శీఘ్రనిర్మాణానికి అమెరికా ఆర్థిక సహాయం అభ్యం కాబోతున్నది భారతప్రధాని, విదేశాంగ మంత్రి అయిన నెహ్రూ, అమెరికా రాయబారి ఛెస్టర్ బౌల్స్ మొన్న ఢిల్లీలో ఈ సహాయ ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు దీనివలితంగా 1952 జూన్ మాసాంతంలోపుగా భారత అమెరికన్ ప్రభుత్వాల సాంకేతిక సహకార నిధిలో 5 కోట్ల డాలర్లు జమకట్టడానికి అమెరికా ఏర్పాటు చేసింది భారతప్రభుత్వం కూడా ఇదే నిధికి తమ వాటాగా మరొక ఐదు కోట్ల డాలర్లను ఇస్తుంది మొత్తం 10 కోట్ల డాలర్లను (దాదాపు 50 కోట్ల రూపాయలు) ముఖ్యంగా దేశ వ్యవసాయాభివృద్ధిప్రణాళికలకే వినియోగించదలిచారు

ఈ సహాయ ఒప్పందంతో తలపెట్టిన ప్రాజెక్టుల నిర్వహణ ఏవిధంగా వున్నదీ ఎప్పటికప్పుడు తనిఖీచేయడానికి భారతప్రభుత్వం ఒక కేంద్ర పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేయడం, దానికి అమెరికా సాంకేతిక సహకార వ్యవస్థ డైరెక్టర్ క్లిఫర్డ్ విల్సన్ సలహాదారుగా పనిచేయడం కూడా జరుగుతుంది పదికోట్ల డాలర్లనిధిలో నుంచి మొత్తాలను కేటాయించే బాధ్యతను భారత ప్రభుత్వ ఆర్థికశాఖ ప్రతినిధి, అమెరికన్ రాయబారి అధ్యక్షతన క్లిఫర్డ్ విల్సన్ ఇద్దరూ సమష్టిగా నిర్వహిస్తుంటారు

భారతదేశం సాలుకు దాదాపు 50 లక్షల టన్నుల విదేశీ ధాన్యం దిగుమతి చేసుకొని, 250 కోట్ల రూపాయల వరకూ కేవలం దానికే వ్యయపరచవలసి వస్తున్నకారణంచేత ఇతర ఆర్థికాభివృద్ధి ప్రణాళికలకు ధనాభావం అడ్డు వస్తున్న విషయం తెలిసిందే అందుచేత ప్రస్తుతం అమెరికా చేయదలచిన సహాయాన్ని పంచవర్ష ప్రణాళికతో జోడించి ఆహార పరిస్థితి అభివృద్ధికే కేటాయించడం హర్షించవలసిన విషయం

ఈ ఒప్పందంలో ఏవిధమైన రాజకీయ విధి నియమాలుగాని, ఇతర షరతులుగాని లేవన్నది ముఖ్యంగా గమనించవలసిన అంశం గత సంవత్సరం 20 లక్షల టన్నుల అమెరికన్ ధాన్యాన్ని దానంగా గాక, కేవలం ఋణరూపంలోనే పొందిన భారతప్రభుత్వం ఏవిధమైన షరతులు వున్నా ఈ ఆర్థిక సహాయ ఒప్పందానికి ఇష్టపడి వుండేది కాదని వేరే చెప్పవలసిన అగత్యం లేదు

కొత్తగా స్వాతంత్ర్యాన్ని స్థాపించుకొన్న ఆసియా ఖండంలో అతి ముఖ్యంగా సాగవలసింది ఆర్థికాభివృద్ధి కార్యక్రమమే కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి, కోటానుకోట్ల మంది ప్రజల జీవన ప్రమాణాభివృద్ధికి ఆర్థికాభ్యున్నతి అత్యావశ్యకమవుతున్నది భారత ప్రభుత్వం ఈఅవసరాన్ని గ్రహించే పంచవర్ష ప్రణాళికస్వరూపంలో నిర్ణీత కార్యక్రమాన్ని తయారు చేసుకోవడంకూడా జరిగింది

ఈ ప్రణాళికను జయప్రదంగా ఆచరణలో పెట్టాలంటే భారతదేశానికి సాంకేతిక సహాయంకూడా అవసరమే అయినప్పటికీ, దానికంటే ఎక్కువగా కావలసింది ఆర్థిక సహాయం వివిధ రకాల ప్రాజెక్టుల నిర్వహణద్వారా ఆర్థికాభివృద్ధిప్రణాళికల ఆచరణలో అపార అనుభవాన్ని గణించిన అమెరికా, భారతదేశానికి సాంకేతికంగా, ఆర్థికంగా ఎంతైనా సహాయపడగల అవకాశం వున్నది

ఐతే, అమెరికా ఇప్పటివరకూ గత యుద్ధంలో చితికిపోయిన యూరప్‌ఖండ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణపైనే తన దృష్టిని కేంద్రీకరించింది కాని, ఆసియాకు చేయగలిగినంత, చేయవలసినంత సహాయాన్ని చేయలేదు కొంత విలంబనం జరిగినప్పటికీ, భారతదేశం విషయంలో అమెరికా ఇప్పటికైనా ఈ అవసరాన్ని గమనించి సహాయపడడానికి ముందుకు వచ్చినందుకు సంతోషించవలసిందే

అమెరికా కొత్తరాయబారి ఛెస్టర్ బౌల్స్ వచ్చిన కొన్ని మాసాలలోనే భారతదేశ ప్రస్తుత అవసరాన్ని గమనించడమే గాక, తమప్రభుత్వం ఈ ఒప్పందానికి ఇంత శీఘ్రంగా ఒప్పుకునేటట్లు చేయడం గమనించదగిన విశేషం మాజీ రాయబారి లాయ్ హెండర్సన్ ఇదివరలో చేసివెళ్లిన కృషి ఛెస్టర్ బౌల్స్ అధ్యక్షతన ఇప్పుడు సఫలమైంది దేశ ఆర్థికావసరాలతో బోల్తిమాస్తే ఇప్పుడు అమెరికా చేయదలచిన ఆర్థిక సహాయం అత్యల్పమే అయినప్పటికీ, ఇదేవిధంగా ఇక ముందుకూడా సహాయపడే అవకాశం వున్నట్లు ఒప్పందం సూచిస్తున్నది ఢిల్లీలో జరిగిన ఒప్పందం, అమెరికా భారత దేశాల పరస్పర ఆర్థిక సహకార విధానంలో నూతన అధ్యాయానికి దారితీస్తుందనే ఆశించవచ్చు

10, 11 తేదీలలో పోలింగు

ప్రభుత్వోద్యోగులకు ఉత్తర్వు

మద్రాసు, జనవరి 8 ప్రభుత్వం యివాళ యిలా ప్రకటించింది జనవరి 11 వ తేదీన జరుపబడే ఎన్నికల సందర్భంలో పోలింగు కేంద్రంగా గాని, పోలింగు స్టేషన్‌గాగాని యే ర్పాటు చేయబడే ప్రభుత్వ కచేరీలకు ఆదాయాలవు యివ్వకలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

ఎన్నికల పనికి ఉపయోగించబడని యితర కచేరీలు జనవరి 10 తేదీన మూసూలుగాక పని చేయవలసినదిగా నగరంలోని రాష్ట్రకేంద్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు తెలియ చేయబడింది ఎన్నికల పని మీద ఉన్న ఉద్యోగులు డ్యూటీలో ఉన్నట్లే లెక్క కాబట్టి ఆఫీసు పని బదులు ఎన్నికల పనిని వారు నిర్వహిస్తారు ఎన్నికల పనిలోని మిగతా ఉద్యోగస్థులు ఎప్పటి జాగాకే ఆఫీసులకు రాజరవుతారు. జనవరి 10, 11 తేదీలలోను ఆఫీసులు మూసి మళ్లీ 13 నుంచి 15 వ తేదీదాకా ఆఫీసులకు మూయడంవల్ల ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రజా సౌకర్యానికి యిబ్బంది కలగకుండా అందుకని ప్రభుత్వం యీ ఉత్తర్వు జారీచేసింది

విశాఖపట్టణం, జనవరి 8 సింధియా నౌకానిర్మాణ కేంద్రాన్ని యీ నెల 14 వ తేదీన లిమిటెడ్ కార్పొరేషన్‌గా రిజిస్టరు చేస్తారని రూఢిగా తెలుస్తున్నది ఆస్తిపాస్తులు లెక్కకట్టడానికి కొంతకాలం పట్టవచ్చు

చైనాకు పశ్చిమ రాజ్యాల హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

(పాయాలపైపుకు పూర్తిగా కొట్టిపోయిందని తెలుస్తున్నది

వాషింగ్టన్‌లో ప్రధాన సంప్రతింపులు

పారిస్, జనవరి 7 ఆగ్నేయ ఆసియా రక్షణ విషయమై బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల మిలిటరీ ప్రతినిధులు వాషింగ్టన్‌లో వచ్చేవారం పరస్పరం సంప్రతింపులు జరుపుతారని ఈ వేళ అధికారరీత్యా ప్రకటించబడింది

ఈ సంప్రతింపుల నిమిత్తం జనరల్ ఆల్ఫాన్సో జాయిక్ నాయకత్వాన ఫ్రాన్సునుంచి ఒక మిలిటరీ ప్రతినిధి వరం మూడు వారాలు రోజులలో వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళగలదని తెలుస్తున్నది

క్రిందటి సంవత్సరం ఆగ్నేయ ఆసియారక్షణ విషయమై బ్రిటిష్ కమీషనర్ మాల్కల్మ్ మాక్డోనాల్డ్ అధ్యక్షతన సింగపూర్‌లో ఒక సమావేశం జరిగింది ఆ సమావేశంలో జరిగినవి ఫార్ములాను ఎలా అమలు జరపాలా అన్నది కలిసికట్టుగా నిర్ణయించడానికే ఈ వాషింగ్టన్ సంప్రతింపులు ఉద్దేశింపబడ్డాయి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ పారిస్‌లో క్రిందటి నెల ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిన పిమ్మట ఆగ్నేయ ఆసియా రక్షణ విషయమై ఇట్టి సంయుక్త సమావేశం ఒకటి యేర్పాటు చేయాలన్న ఆలోచన పుట్టియులకూ కలిగిందట ఈ సమావేశం ముఖ్యంగా ఫ్రాన్సు కోరికమీద ఏర్పాటు చేయబడిందని విషయజ్ఞులు భావిస్తున్నారు ఇండోచైనాలోను మలయాలోను సౌర్వభౌమత్వాదులను అణచడానికి పాశ్చాత్యరాజ్యాలు సంయుక్తంగా తీసుకోవలసిన చర్యలేమిటో ఈ సమావేశంలో నిర్ణయించబడవచ్చు

ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమన్ చిన్నను టూలూస్‌లో ఉపన్యసిస్తూ, అంగీకారయోగ్యమైన షరతులమీద ఇండోచైనాలో కాల్పు కుదుర్చుకోవడానికి ఫ్రాన్సు అభ్యంతరమేమీ లేదని అన్నాడు

విశాఖ, గుంటూరు జిల్లాల్లో పోలింగు

(1 వ పేజీ తరువాయి)

వాడు తున్నాడు గురవయ్య ప్రైమ్మాబులోని 'పోలింగ్ బూత్' ఎదుటనుండా గాంధీ, నెహ్రూల రూప చిత్రాలు వున్నందుకు పోలింగ్ ఏజెంట్లు అభ్యంతరం మాపాడు అందుమీదట పటాలను కాగితంతో మూసివేయటం జరిగింది

కార్మిక వర్గాలలో ఎక్కువమంది ఓట్లు చేస్తున్నారు పరిశ్రమం అందాకా వుండవచ్చు సర్వత్రా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. (స్వ వి)

వెంకటగిరిలో నూటికి 70 మంది ఓటుచేశారు

వెంకటగిరి, జనవరి 7 రేపు తేదీన వెంకటగిరి పా॥-తాలూకాలో 88 పోలింగు కేంద్రాలలో పోలింగు ఉదయం 7 గంటలనుండి ప్రారంభమైనది పట్టణంలో రెండు మూడు పోలింగు బూతులలో కొద్ది అల్లరులు చెలరేగినవి అన్నిచోట్ల ప్రశాంతముగా ఎన్నికలు జరిగిపోయినవి పట్టణంలో నిన్న వేల ఓటర్లకు 6 వేలఓట్లు పోలయినవి. తాలూకాలో 86 వేలకు 24 వేలు పోలయినవి తాలూకాలో 100 కి 70 మంది కాంగ్రెసు అభ్యర్థికి ఓటువేశారు 100 కి 30 మంది కాంగ్రెసు అభ్యర్థికి ఓటు చేసినట్లు యిచట అనుకొంటున్నారు మూరూరు పేటలో 42 వేలకు 20 వేలు పోలయినవి అందులో 100 కి 40 కాంగ్రెసు అభ్యర్థికి వచ్చినట్లు తెలుస్తున్నది మొత్తము వెంకటగిరి తాలూకాలో 45 వేలకు 30 వేలు, మూరూరు పేట తాలూకాలో 42 వేలకు 20 వేలు పోలయినవి నియోజకవర్గము మొత్తము 87 వేలు పైచిలుకు ఓటరుకుగా 50 వేలు పోలయినవి పోలయిన ఓటరులలో స్త్రీలు ఎక్కువభాగము పోలుచేసినట్లు తెలియవచ్చినది

ఆదోని, ఆలూరు నియోజకవర్గములో పోలింగు

ఆదోని, జనవరి 8 ఈ దినం జరిగిన పోలింగులో ఓటర్లు అత్యుత్సాహముతో పాల్గొన్నారు పెద్దకడబూరు, తాలాపురం మొదలగు పల్లెలందును, ఆదోని పట్టణములో కొన్ని వార్డులందు, 100 కి 80, 85 వంతున ఓట్లు పోలైనట్లు తెలియవచ్చినది

ఓట్ల పెట్టెలపై అయాపార్టీల ఎన్నికచిహ్నాలు పరిశీలించి తెలుసుకోలేక చాలమంది ఓటర్లు తికమకపడి బాలెట్ కాగితాల పెట్టలయందు వేయక పొరబాటుగా కుట్టించినవని తుదకు క్రమంగా పెట్టెలను పెట్టడమువల్లను, కాంగ్రెసు రిజర్వుసీటుకున్న జనరలు సీటుకున్న నర్తులు రేడా తెలియక చాలామంది ఓట్లు నిరుపయోగమయ్యేట్లు కన్పిస్తున్నవి

మధ్యప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం

ఇప్పటికి 67 స్థానాల్లో 58 వచ్చినవి

నాగపూర్, జనవరి 7 మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలలో నేడు ప్రకటించబడిన ఆరు స్థానాలలోనూ కాంగ్రెసు విజయం పొందింది ఇందులో అమరావతి జిల్లా వాల్‌గాంనుంచి ఎన్నిక అయిన రెవెన్యూ మంత్రి పి ఆర్ దేశముఖ్ గారొకరు

దుర్గ్ జిల్లా ఖైరాఘర్ నుంచి ఖైరాఘర్ మాజీ పరిపాలకుడు రాజాబహదూర్ వీరేంద్ర బహదూర్ సింగ్ కాంగ్రెస్ తరపున ఎన్నిక అయినారు. అమరావతిజిల్లా సందగాంనుంచి పి బి యావలీకర్, వార్ధాజిల్లా సిందీ నుంచి ఎన్నిక అయిన బాపూరావ్ మూరత్ రావ్ దేశముఖ్, జబల్పూర్ జిల్లా సీమ్నాబాద్‌నుంచి ఎన్నికలో బడిన బసంతకుమార్ మిశ్రా, జబల్పూర్‌నుంచి గెలుపొందిన అబ్దుల్ కాదర్ సఫూర్‌గార్లు మిగిలిన కాంగ్రెసు అభ్యర్థులు

మొత్తం 288 మంది సభ్యులుగల మధ్యప్రదేశ్ శాసనసభలో ఇప్పటికి ప్రకటించబడ్డ 67 స్థానాలలో పార్టీల బలాలు—కాంగ్రెస్ 58 ప్రజాపార్టీ 2, సోషలిస్టు 1, రామరాజ్య పరిషత్ 1, స్వతంత్రులు 10

కొత్తగా ఎన్నిక అయిన వారిలో కొందరు సంస్థాన పాలకులు న్నారు అందులో ముగ్గురు కాంగ్రెసు తరపున, ఒకరు రామరాజ్య పరిషత్ తరపున, మరొకరు స్వతంత్ర అభ్యర్థి గానూ ఎన్నిక అయినారు

బొంబాయిలో కాంగ్రెసుకు మూడుస్థానాలు

బొంబాయి, జనవరి 7: బొంబాయి శాసనసభకు దక్షిణ సోలాపూర్ అకల్‌కోట్ నుంచి జనరల్, రిజర్వు స్థానాలు రెంటికీ కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందినట్లు వచ్చిన వార్త నేడు అధికారరీత్యా ధృవపడినది జనరల్ స్థానానికి ఎం బి కౌదడీ, రిజర్వు స్థానానికి జ ఎల్ సోలంకీ గార్లు ఎన్నిక అయినారు

పోతకాక, బొంబాయి పరిసరాలల్లో వున్న పిరిరీ-కాలాచౌకీ-జయీగాం-పడాలారిజర్వుస్థానంనుంచికూడా కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ ఎస్ పిరకార్ గారు ఎన్నిక అయినారు

నేడు బొంబాయిలో పోలయిన్నట్లు మరొక స్థానాన్ని సంపాదించుకున్నారు పిరిరీ-కాలాచౌకీ-జయీగాం-పడాలా జనరల్ సీటులో పోలయిన్నట్లు అభ్యర్థి ఎం జి, కూడే ఎన్నిక అయినారు మొత్తం 315 మంది సభ్యులు ఉండే శాసనసభలో ఇప్పటికి తెలిసిన 83 స్థానాలలో పార్టీల బలాలు కాంగ్రెస్ 27, పోలిస్టులు 5 పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ 1, షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ 1

తిరువాన్కూర్ కొచిన్

ట్రివేండ్రం, జనవరి 7: తిరువాన్కూర్ కొచిన్ శాసనసభకు నేడు ప్రకటించబడ్డ మూడు ఫలితాల్లోనూ కాంగ్రెసుకు ఒక స్థానం, భాషా రాష్ట్రాల స్థాపనను కోరుతున్న తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు రెండు స్థానాలూ లభించినవి

కొట్టుకల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి టి మోరస్ గారు ఎన్నిక అయినారు ఇరానియల్ నియోజకస్థానంలో జనరల్ సీటుకు ఎన్నిక అయిన చిదంబర నాథబాబార్, రిజర్వు స్థానానికి ఎన్నిక అయిన ఎం కె వెల్లయ్యగారు తిరువాన్కూర్ తమిళ కాంగ్రెస్ ప్రతినిధులు

మొత్తం 108 స్థానాలలోనూ ఇప్పటికి తెలిసిన 80 స్థానాలలో పార్టీల బలాలు-కాంగ్రెసు 41, యునైటెడ్ ఫ్రంటు 30, పోలిస్టులు 8, కొచిన్ పార్టీ 1, తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు 3, స్వతంత్రులు 7

ట్రివేండ్రం, జనవరి 8: తిరువాన్కూరు-కొచ్చిన్ మాజీ ముఖ్యమంత్రి, పోలిస్టుఅభ్యర్థి అయిన పట్టం తాను పిళ్ళగారు నేడు తిరువాన్కూర్-కొచిన్ శాసనసభకు ట్రివేండ్రం నగరంనుంచి ఎన్నిక అయినారు. ఆయనకు 14592 ఓట్లు, కాంగ్రెసుఅభ్యర్థి భాస్కరన్ గారికి 8060 ఓట్లు వచ్చినవి

ఈ శాసనసభకి పరస్పర నియోజకస్థానంనుంచి స్వతంత్ర అభ్యర్థి జి కణ్ణన్ నాయర్ ఎన్నికఅయినారు ఆయనకు 6700 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 4902 తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు అభ్యర్థికి 4826, యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థికి 4758 ఓట్లు వచ్చినవని పోలిస్టు అభ్యర్థికీ, ఇద్దరుస్వతంత్ర అభ్యర్థులకూ డిపాజిట్లుపోయినవి

ఒరిస్సా

కటక్, జనవరి 7 ఈ వేళ ఒరిస్సా శాసనసభకు రెండుస్థానాల ఫలితాలు ప్రకటించబడినవి గంజాంజిల్లా పత్రిపూర్ నియోజకస్థానంనుంచి ఫార్వర్డ్ బ్లాకు అభ్యర్థి దివాకర్ పట్నాయక్ గారు కాంగ్రెసుఅభ్యర్థి, ఒరిస్సా శాసనసభాధ్యక్షుడూ అయిన లాల్ మోహన్ పట్నాయకుగారిని ఓడించారు (ఈ ఎన్నిక నిన్న ప్రకటించినట్లు ఇచ్చాపూర్‌లో జరగలేదు) కోరాపుట్ జిల్లా గుణుపూర్ నియోజకస్థానంలో (షెడ్యూల్డు జాతులకు ప్రత్యేకింపబడింది) గణతంత్ర పరిషత్ అభ్యర్థి డి బొయికుర కాంగ్రెసు, స్వతంత్ర అభ్యర్థులను ఓడించారు

ఒరిస్సా శాసనసభలోని 140 స్థానాలలోనూ ఇప్పటికి ప్రకటించబడిన 21 ఫలితాలనుబట్టి పార్టీల బలాలు-కాంగ్రెసు 13, గణతంత్ర పరిషత్ 4, ఫార్వర్డ్‌బ్లాక్ 1, స్వతంత్రులు ముగ్గురు, సోషలిసు 1

ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తుకు మరొకస్థానం

కటక్, జనవరి 8 నేడు ఒరిస్సా శాసనసభకు గణతంత్ర పరిషత్ అభ్యర్థి బృందాబన్ బాహుగారు బరసింగపూర్ నియోజకస్థానంనుంచి ఎన్నిక అయినారు కాంగ్రెసుఅభ్యర్థికి అయిన కన్నా 1500 వోట్లు తక్కువగా వచ్చినవి సోషలిస్టు అభ్యర్థిడిపాజిట్ పోయింది

అస్సాం

సిల్చార్, జనవరి 7: నేడు అస్సాం శాసనసభలో కాంగ్రెసుకు మరొక స్థానం లభించింది సిల్చార్-సోవాయ్ నియోజకస్థానంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి మైనల్ కుమార్ చౌధరీ ఎన్నిక అయినారు ఆయనకి పోటీచేసిన కమ్యూనిస్టు, ప్రజాపార్టీ, ఫార్వర్డ్ బ్లాకు, స్వతంత్రఅభ్యర్థులు నలుగురికీ డిపాజిట్లు పోయినవి

అస్సాం శాసనసభలోని 108 స్థానాలలోనూ ప్రస్తుతం పార్టీబలాలు-కాంగ్రెసు 8, గోరా జాతీయవుండలి 1, స్వతంత్ర 1

హైదరాబాదులో మరి రెండు కాంగ్రెసు విజయాలు

హైదరాబాదు, జనవరి 8, అసీఫాబాదు జంట నియోజకవర్గంలో రెండు స్థానాలూ కాంగ్రెసువారే సంపాదించారు జనరల్ స్థానానికి కొండా లక్ష్మణ్ బాపూజీ, రిజర్వు స్థానానికి కాళోజీనారాయణరావు ఎన్నికైనారు

ఈ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు	101,405
పోలైన ఓట్లు	68,928
జనరల్ —	
కొండా లక్ష్మణ్ (కాం)	18,817
మూసలిరావు (సో)	12,358
బాగయ్యరెడ్డి (స్వ)	2,364
రిజర్వు -	
కాళోజీ జనార్దన (కాం)	18,987
అడిమంగు (సో)	11,157

బాగయ్యరెడ్డిగారికి ధరావతు పోయింది

పరుటూరులో పి డబ్ల్యు పి

పరుటూరులో పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ అభ్యర్థి ఎ వెంకటరావుగారు గెలిచారు అక్కడి ఓట్లు మొత్తం 56,606 పోలైనవి ఓట్లు 16,872

ఎ వెంకటరావు (పి డబ్ల్యు పి)	8,253
అనిమాయి కమ్మోన్ (కాం)	5,500
భీమరావు బాలాజీరావు (స్వ)	2,119
వీరభద్రావు వాసుదేవరావు (పి డబ్ల్యు)	1,000

కడపటి ఇద్దరు ధరావతులు పోగొట్టుకొన్నారు

మన్వీలో స్వతంత్రుడు

మన్వీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి పాపన్న గౌడుగారు ఎన్నికైనారు అక్కడి ఓట్లు మొత్తం 54,514 పోలైనవి ఓట్లు 24,473

పాపన్నగౌడ్ (స్వ)	18,888
రామకృష్ణ (కాం)	6,189

పాకాల

పాకాల నియోజకవర్గంలో ఫ్రంట్ అభ్యర్థి గోపాలరావుగారు గెలిచారు. అక్కడి ఓట్ల మొత్తం 47,400 పోలైన ఓట్లు 27,677

గోపాలరావు (ఫ్రంట్)	14,744
జనులాపురం కేశవరావు (కాం)	10,648
ఏపూరు లక్ష్మారెడ్డి (స్వ)	2,485

వర్ధాని

లక్ష్మారెడ్డిగారికి ధరావతుపోయింది

వర్ధానిలో పెజంట్స్ అండ్ వర్కర్స్‌పార్టీ అభ్యర్థియైన అన్నాజీరావుగారు శాసనసభకు ఎన్నికైనారు. అక్కడి ఓట్ల మొత్తం 57,788 పోలైన ఓట్లు 26,545 (తెలివిని 27)

అన్నాజీరావు (పి డబ్ల్యు)	20,030
ముకుందరావుపడ్డోంకర్ (కాం)	4,895
జగేశ్వరదయాల్ (సో)	1,603

పోలిస్టు అభ్యర్థికి ధరావతు పోయింది

అదిలాబాదు-ఫ్రంట్

అదిలాబాదులో ఫ్రంట్ అభ్యర్థి దాగి శంకరరావుగారు ఎన్నికైనట్లు తెలిసింది

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [142]	ప్రజాపార్టీ [2]	కృషికార్మికపార్టీ [16]	కమ్యూనిస్టుపార్టీ [61]	పోలిస్టు పార్టీ [38]	షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ [3]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [288]	మొత్తంపోటీదారులు (సెంట్రల్)
పార్లమెంటు :	30	1	—	—		—	—	—	1	2
రాష్ట్ర అసెంబ్లీ.		.	—	—		—	—	—	—	—
1 శ్రీకాకుళం	15		—	—		—	—	—	—	—
2 విశాఖపట్టణం	14		—	1	..	—	—	.	—	1
3 తూ గోదావరి	16	2	1	1	1	—	1	—	—	6
4 ప గోదావరి	12	.	—	—		—	—	—	—	—
5 కృష్ణా	12	.	—	—	..	—	—	—	—	—
6 గుంటూరు	18	.	—	—	..	—	—	—	—	—
7 నెల్లూరు	13		1	—	2	—	—	—	—	3
8 చిత్తూరు	12	.	—	1	.	—	—	—	—	1
9 కడప	8		—	—	.	—	—	—	—	—
10 కర్నూలు	8		—	—	.	—	—	—	—	—
11 బళ్లారి	8	3	—	—		—	—	—	—	3
12 అనంతపురం	9	.	—	—		—	—	—	—	—
13 మద్రాసు	8		—	—	.	—	—	—	—	—
మొత్తం సీట్లు (అసెంబ్లీ)	153	5	2	3	3		1			14

ఎన్నికల రోజువారీ ఫలితాలు

పార్లమెంటు	కాంగ్రెసు	పోలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ఫ్రంటు	కమ్యూనిస్టు	పెజంట్స్ వర్కర్స్ పార్టీ	కృషికార్మిక	షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
ప్రజాప్రతినిధులసభ	19	...	2	...	1	—	...	...	...	3	..	25
రాష్ట్ర అసెంబ్లీలు												
మద్రాసు	375	18		5	.	...	6	.	3	1	2	1	36
హైద్రాబాద్	175	32	4	..	..	..	—	20	..	2	6	6	70
మైసూరు	99	3	..			..	—	.	.	...	...	...	3
ఒరిస్సా	140	11	2	..	..	..	—	..	..	.	4	6	23
మధ్యప్రదేశ్	232	53	1	2	..	...	—	.	.	.	10	1	67
ఉత్తరప్రదేశ్	430	.		...	.	..	—	.	..	...	...	.	.
వింధ్యప్రదేశ్	60		..	..	...	...	—	..	...	.	..	1	1
హిమాచల్	36	24	..	3	.	...	—	...	...	1	8	.	36
బొంబాయి	315	27	3	.	..	..	—		..	1	...	1	32
బీహారు	330	1	...	...	..	...	—	...	..	...	..	...	1
అస్సాం	108	3	...	.	.	..	—	...	...	...	1	1	5
ప బెంగాల్	238	1	...	..	..	...	—	.	..	...	...	...	1
కూర్గు	24	..	..	...	.	..	—	..	.	..	...	...	...
ఢిల్లీ	48	1	...	...	1	...	—	...	..	.	..	...	2
మధ్యభారత్	99	1	...	...	...	...	—	...	...	...	.	...	1
వింధ్యూ	60		...	1	..	..	—	...	...	...	.	...	1
పంజాబ్	126	1	..	.	.		—	.	.	..	...	...	1
రాజస్థాన్	160	7	...	...	...	...	—	...	..	...	...	..	7
సౌరాష్ట్ర	60	3	2			...	—	.	.	...	...	...	5
తిరువాన్కూర్-కొచిన్	108	41	9	...		20	—	..	...	...	8	4	82
భోపాల్	30	1	..	..	..	..	—	.	..	..	...	.	1
మొత్తం	247	21	13		1	21	6	20	3	5	42	21	400

కమ్యూనిస్టు డిటెన్యూల నిరశన వ్రతం

హైదరాబాదు, జనవరి 7 చంచల్‌గూడాలోని సెంట్రల్ జైలులో ఉన్న కమ్యూనిస్టు డిటెన్యూలు నిన్న టిదినం లాంఛనప్రాయమైన నిరశన వ్రతం పాటించినట్లు అధికారరీత్యా తెలిసింది కమ్యూనిస్టు పార్టీపైన, ఆంధ్రమహాసభపైన ప్రభుత్వం వారింతవరకూ అంతం తీసివేయందుకు తమ అసమ్మతి తెలుపడానికై వారి నిరశనవ్రతం తలపెట్టారట

హైదరాబాదులో ఏడవరోజు పోలింగు

హైదరాబాదు, జనవరి 8 రేపు 10-వ తేదీనాడు హైదరాబాదు సంస్థానంలో ఈక్రింది నియోజకవర్గాలలో పోలింగు జరుగుతుంది.

పర్గీ, కుమ్మరి, కొడంగల్, జహీరాబాద్, అంబాడ్, హింగోలి, జేన్సూర్ కామారెడ్డి అందోల్ సుల్తాబాదు పెద్దపల్లి, వేమ్నూరు, పెద్దతుమకాల, గవోరాయి

బాపట్ల నియోజకవర్గం సోషలిస్టు పోటీ విరమణ

బాపట్ల, జనవరి 8: ఈ నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభ స్థానానికి పోషలిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కొండపూడి జానయ్య రావు గారు, పోటీనుండివిరమించుకొన్నట్లు తెలుపుతున్నారు. ఇదివరలో ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి వెలగం లక్ష్మణంచెట్టిరావుగారు పోటీనుండి విరమించుకొన్నట్లు ప్రకటించారు. పోగా, యీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థితో ఇంకా నలుగురు పోటీకి నిలవాలి

ఇక్కడ పరోక్షరావుగారు అధ్యక్షుడుగానూ, చట్టాలరావుగారు కార్యదర్శిగానూ, బుడ్డోలరావుగారు కోశాధికారిగానూ ఆరుమంది సంఘం ఒకటి స్థాపితమైంది.

ప్రస్తుత పార్లమెంటు ఫిబ్రవరిసమావేశంలోనే బడ్జెట్ ప్రతిపాదన

ఆర్థికబిల్లును కొత్త సభకే సమర్పించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 7 ప్రస్తుతం వున్న పార్లమెంటు తిరిగి సమావేశమైనప్పుడు భారత ఆర్థికమంత్రి వచ్చే ఆర్థిక సంవత్సరం కాలానికి బడ్జెట్టును ప్రతిపాదించ గలరని, ఈ ప్రతిపాదన సందర్భంలో ఆయన పూర్వపద్ధతి సంప్రదాయాన్ని అనుసరించక పోవలసిన్నిర్బంధ పరిస్థితులు కూడా పెరిగివుంటాయి క్రిందటిసారి పార్లమెంటులో ఖర్చులకుగా

మద్రాస్ పార్కు ఫెయిర్ & ఎగ్జిబిషన్
ఎస్ ఐ ఏ ఏ గ్రౌండ్సు, పీపిల్సు పార్కు
నాటక ప్రదర్శనములు
ముత్ తమిళ్ కళా విద్వన్మణి
టి కె ఎస్. సోదరులు
9-1-52 నా 6 30 x0 లకు "భార్య" (WIFE) | 10-1-52 నా 6 30 x0 లకు "రక్తపాశం"
ప్రవేశరుసుం అడాలు రిజర్వుడ్ మే | వినోదములు ఉచితము



పారలు
అనేక విధముల పక్కలు చేయుటకు తగిన పరు రకములలో కలవు. ఇవి హైకార్బన్ కం, కామనుపు హరింపు ఉక్కుతో మిగర అగ్రికో పనిముట్లవలె తయారు చేయబడినవి.

మమ్మాటీలు
ఐదు ప్రియ పైన కొంచెము పెద్ద రకములో కలవి మూడు విధముల మమ్మాటీలు కలవు. పదు పైన అంచులుగల పిటితో రకమని పని చేయగ అరుపరి సమానముగ తయారు చేయబడిన ఈ సాధనములతో పని చేయుట చాల సులభము

పికాసీలు మరియు కూచిమొన పికాసీలు రకరకాల కార్యములందు ఉపయోగింపబడు పట్లు, కాలును తరహాలో అసమానముగా పరుగ్రిత పైనవి పిటితొలగిన ఎప్పటికిని మరు మరుగా ఉండునటుల, దృఢముగా తయారు చేయబడినవి. అతి దిట్టమైన పనిముట్లు చాల కాలం ఉపయోగింపగలవు.

తాతా అగ్రికో పనిముట్లు
ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్
సేల్సు ఆఫీసు 23-బి నేతాజీ సుభాష్ రోడ్, కలకత్తా
బ్రాంచిలు బొంబాయి, మదరాసు, నాగపూర్, అహమ్మదాబాదు, కాన్పూరు, సికిందరాబాదు, విజయవగరం కంటోన్మెంట్, జలంధర్ కంటోన్మెంట్

పల్లె ప్రాంతాల సేవింగ్స్ స్కీము

కాకినాడ సర్కిల్‌లో జయప్రదమైంది

అమలాపురం, జనవరి 8: పోస్టాఫీసు పంపిణీ రిజర్వ్ బ్యాంకువారి సేవింగ్స్ స్కీము కాకినాడ సర్కిల్‌లో జయప్రదమైనట్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ యు వి గోపాలరావుగారు చెప్పారు. సేవింగ్స్ రూపేణా వసూలు చేయాలని కన్న 6 కి లక్షల రూ॥ లు వసూలైంది. పంచాయితీలు, కళాశాలలు, క్రైస్తవ దేవాలయాలు, క్లబ్బులు మొదలైన వన్నీ తమ మిగులు ఆదాయాన్ని 8% వడ్డీకి కిసాన్ డిపాజిట్లుగా యిచ్చాయని, చెప్పారు. రైతులకు, రైతు కూలీలు బహుమతులుగా నిర్ణయించుటకు చేతి, ఉద్యోగులు ఉద్యోగేతరులు, యీ స్కీమును జయప్రదం చేయడానికి చాలా శ్రద్ధతో పనిచేస్తున్నారని కూడా యీయన తెలిపారు (స్వ వి)

క్రీడా రంగం

ఆలిండియా హార్డ్‌కోర్టు టెన్నిస్

మదరాసు, జనవరి 8: ఆలిండియా హార్డ్ కోర్టు టెన్నిస్ టూర్నమెంటు నందు నిన్న జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి పురుషులు సింగిల్స్ కె వి విజయరావు, వై ఆర్ పపూర్, ఎస్ కేదారి, ఎస్ రాజన్, ఎ ఇ బోస్, ఎం వి భాటియా, ఎస్ విష్ణుమోహన్, ఎస్ బరూచాను, వి ఆర్ కపాని పతి, కె ఎస్ వరసింహన్, టి కె రాము జాధవ్ పి ఎస్ కృష్ణమూర్తులను దోడించారు డబుల్సు, వై ఆర్ పపూర్, ఎం. వి. భాటియ, వి ఆర్ రామస్వామి, వి ఆర్ బాలసుబ్రహ్మణ్యంలను, దేవపతిరావు, కె రామచంద్రరావులు, రంగనాథ ఆరణి, విజయ వగరం రాజకుమారీలను దోడించారు మిక్స్డ్ డబుల్సు మిసెస్ లోబో, ఎస్ కృష్ణస్వామిలు, మిసెస్ యాంకోవిచ్, ఎం వి భాటియాలను దోడించారు జూనియర్ సింగిల్సునందు ఎ కాదిరి, వి కృష్ణన్‌ను, లాంబ్ వరదన్ ఆర్ శ్రీనివాస్ 5 గార్లను, ఆర్ కృష్ణన్, పి ఆర్ కేదారిని దోడించారు.

తూర్పుప్రాంత క్రికెటు

కలకత్తా, జనవరి 7 ఎం సి సి జట్టుపకు తూర్పు ప్రాంతం జట్టుపకు ఇక్కడ జరుగుతున్న క్రికెటు ఆటయందు నేటి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి తూర్పు ప్రాంతం జట్టు రెండవ ఇన్నింగ్సులో మూడువికెట్ల నష్టమునకు 97 పరుగులు చేశారు ఇంతకు ముందు ఈ జట్టే మొదటి ఇన్నింగ్సులో మొత్తం 158 పరుగులు చేసియున్నారు ఎం సి సి మొదటి ఇన్నింగ్సులో 5 వికెట్ల నష్టానికి 370 పరుగులు చేసి డిక్లేర్ చేశారు

ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్

ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టూర్నమెంటు దక్షిణప్రాంతం పెనిన్సులా నందు తిరువాన్కూరు మద్రాసును, బొంబాయి సింహళంను ఓడించినవి పైనలునందు తిరువాన్కూరు జట్టు బొంబాయి జట్టును ఓడించింది

మద్రాసు, జనవరి 8 నిన్న గిండీలో జరిగిన సుర్రిపు పందెముల ఫలితము లిట్లున్నవి

మద్రాసు రేసులు

పైదాపేట స్టేటు దివిజన్ II 6 ఫ 1 ఫీల్డ్ 2 మైళ్ళన్నర టోట్ రు 48 గెలుపునకు రు 22, 16 స్థానాలకు

పైదాపేట స్టేటు దివిజన్ I 6 ఫ 1 యువకేలేం. 2 తమూనా. 3 కార్ల్వే టోట్ రు 78 గెలుపునకు రు 20, 22, 86 స్థానాలకు

రాజమండ్రి స్టేటు 1 మై 1 అప్లా టూర్ 2 జాడూగర్ టోట్ రు 24 గెలుపునకు రు 14, 18 స్థానాలకు

విజాంగర్ 7 ఫ 1 పరబర్సు 2 ద్రాగన్ ఫ్లవర్ 3 యూ నీగ్రో టోట్ రు 90 గెలుపునకు రు 28, 18, 40 స్థానాలకు

పటాన్ స్టేటు 6 ఫ 1 కైరిపా 2 గీర్ కెం 3 కెటిల్ డ్ టోట్ రు 20 గెలుపునకు రు 12, 18, 22 స్థానాలకు

నెల్లూరు స్టేటు 6 ఫ 1 విడాడ్ 2 ట్రిక్ 3 ఫ్లిక్ టోట్ రు 42 గెలుపునకు రు 18, 18, 12 స్థానాలకు

డబుల్ టోట్ లో 95 టికెట్లకు రు 191 ఒకంతున ట్రిబుల్ టోట్ లో 47 టికెట్లకు రు 921 ఒకంతున వచ్చినవి

ఆలిండియా స్కూల్సు క్రికెట్

హైదరాబాదు, జనవరి 7 ఆలిండియా స్కూల్సు క్రికెట్ టూర్నమెంటు దక్షిణప్రాంతపు పోటీలలో జనవరి 11, 12 తేదీలలో మద్రాసులో హైదరాబాదు, మైసూరు జట్టుల ఆట జరుగుతుంది క్రిందటి ఏడాది టూర్నమెంటు పైనల్ లో హైదరాబాదు జట్టును తూర్పు పంజాబ్ జట్టు ఓడించినది హైదరాబాదు జట్టుకు కాప్టెన్‌గా లలిత్ మోహన్, వైస్ కాప్టెన్‌గా రాజ్యశ్రీధర్ నియుక్తులైనారు హైదరాబాదు జట్టులో ఇంకా క్రిందివారు ఉన్నారు: అనీస్ కాజ్మీ, అనీస్ ఉద్దీన్, సుల్తాన్ అలీ మీర్జా, సుజిత్, సలాం మహమూద్, శంకరాచార్యులు, మురళీ ఉద్దీన్, సుజిత్, అల్బాన్ అలీ షేక్, హమీద్, పాల్కర్, సిద్దార్, కాజమోహియుద్దీన్

బళ్లారి పార్లమెంటు స్థానం; కాంగ్రెసు విజయం

బళ్లారి, జనవరి 8: బళ్లారి నియోజకవర్గం పార్లమెంటు స్థానానికి, కాంగ్రెసు అభ్యర్థి పేకూరు సుబ్రమణ్యంగారు పెద్ద మెజారిటితో గెలుపొందారు వి యోజకవర్గం ఓటర్ల సంఖ్య 8,45,558 2,21,670 ఓట్లు పోలైనవి

పేకూరు సుబ్రమణ్యం (కాంగ్రెసు)	1,34,202
వై మహాలింగేశ్వరప్ప (స్వతంత్ర)	95,475
చెల్లని ఓట్లు	1,993

పేకూరు సుబ్రమణ్యంగారు గెలుపొందినట్లు, యీ ఉదయం రిటర్నింగు ఆఫీసరు ప్రకటించారు

భారత దేశాభివృద్ధికి అమెరికా తోడ్పాటు

540 లక్షల డాలర్ల సహాయ ఒప్పందంపై ఛెస్టర్ బౌల్స్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 7 భారతదేశాభివృద్ధి కార్యక్రమానికి తోడ్పడ వాంఛించుచుండడం వలన అమెరికా భారతదేశానికి రికార్డు 40 లక్షల డాలర్ల సహాయం యివ్వడానికి సిద్ధపడ్డదని భారతదేశంలో అమెరికను రాయబారి ఛెస్టరు బౌల్సు నేడు యిక్కడ పత్రికా ప్రతినిధుల సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు భారతదేశానికి 540 లక్షల డాలర్ల సహాయంచేసే సిద్ధపందంపై గత శనివారంనాడు ఢిల్లీలో సంతకాలు జరిగాయి జనవరి 11 న అమెరికా వెళ్లుతున్న కెన్నెరుబౌల్సు ఈ ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు: ఈ మొత్తం తిరుగు యివ్వాలని భారతదేశం ప్రార్థించలేదు ఈ ప్రాంతంలో ఆకలిబాధను, దారిద్ర్యమును తొలగించే అమెరికను విధానానికి అనుగుణంగా ఈ మొత్తాన్ని యిస్తామని స్వయంగా అమెరికా సూచించింది అమెరికామండి యిట్టి సహాయం ఆశించడానికి భారతదేశానికి హక్కు ఉన్నది ఈ ఒప్పందము క్రింద మొత్తం 540 లక్షల డాలర్లు మంజూరు చేయబడినవి దీనిలో 5 కోట్ల డాలర్లు భారతదేశంలో ఆహారోత్పత్తి హెచ్చించే ప్రాజెక్టులకు, ఆరోగ్యాభివృద్ధికి, విద్యాభివృద్ధికి ఖర్చుపుతారు 40 లక్షల డాలర్లు భారతదేశానికిపంపించే సాంకేతిక సహాయానికిగాను అమెరికాలో ఖర్చుపుతారు ఎంతమంది సాంకేతిక శాస్త్రజ్ఞులను పంపాలి అనే విషయము కొంతదేశ అవసరములనుబట్టి వుంటుంది ప్రస్తుత పొట్టపంపకూడాలను అంశాల పథకం విస్తరణయే గాని అవ్యయం కాదు. వాల్గంకాల పథకము ఒక్క సాంకేతిక సహాయానికి మాత్రమే సంబంధించి వుండగా ఈ పథకము సాంకేతిక సహాయంతోపాటు యంత్రసామగ్రి కొనుగోలుకుగూడా యేర్పాటు చేస్తున్నది ఈ యంత్రసామగ్రిని భారతదేశం అమెరికాలోనే కొనాలని నియమమేమీ లేదు ఇష్టమువచ్చినచోట కొనుక్కోవచ్చును ఈ పథకం రెండు సంవత్సరాలవరకు అమలులో వుంటుంది ముందుకూడా అమెరికానుండి భారతదేశానికి యిట్టిసహాయం లభిస్తుందని విశ్వసిస్తున్నాను ఇది దానం కాదు ఇతర దేశాల్లో దీదరినము, ఆకలి బాధవుండెగూడదని అమెరికా వాంఛిస్తుండడంవల్లను, ఇతర దేశాలు బలిష్ఠవంతంగా వున్నయెడల అమెరికాకు గూడ లాభకలుగుతుంది గనుకను యిట్టి సహాయం చేయడంలో అమెరికాకు స్వార్థంకూడా వున్నది

పాకిస్తానుకుగూడా యిట్టి సహాయం యిచ్చారా? అని అడిగగా సహాయం ఇటి సహాయం ఇవ్వడానికి పాకిస్తానుతో చర్చలు జరుగుతున్నవని ఛెస్టరు బౌల్సు అన్నారు

స్కౌటు ఉపాధ్యాయుల శిక్షణ

నర్సాపురం, జనవరి 8 గత నెల 28వ తేదీనుండి ఏలూరులోనున్నూ జరుపబడుతున్న స్కౌటుమాస్టర్ శిక్షణ ఈ రోజుతో సమాప్తి అయినది ఈ శిక్షణ ఇచ్చినవారు మద్రాసురాష్ట్ర అసిస్టెంటు స్కౌటు కమిషనరు యం కేణుకా ప్రసాద్‌గారు

ఈ శిక్షణయందు 32 మంది ఉపాధ్యాయులు శిక్షణపొందారు నిన్న సాయంకాలము శిబిర ఆవరణయందు స్థానిక సబజడ్జి డి గోవిందరాజులు నాయుడుగారి అధ్యక్షతను 'విజిటర్సు డే' జరుపబడింది స్థానిక పైలటు హైస్కూలు కార్యదర్శి వై నారాయణమూర్తిగారు యితర పురప్రముఖులు పాల్గొనవచ్చారు. కేణుకా ప్రసాదుగారు శిబిర ఆవరణ అంతయు చూచి క్రమశిక్షణ అంటే ఏమిటో క్రియారూపకంగా కనపరిచారు శిక్షణ పొందిన వారు తమ కార్యక్రమములను వివరించారు సభలో కేణుకా ప్రసాదుగారు మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులు ఎంతక్రమశిక్షణ ఇస్తున్నప్పటికీ తిల్లి, తిండ్రులు బాధ్యతాహీనులవడ, ఇచ్చిన క్రమశిక్షణ రాణింపుకు కాలాలదని తెలియజేశారు వారాయణమూర్తిగారు తమ హైస్కూలు నందలి ఉపాధ్యాయులకు ప్రస్తుతపోర్టు స్కౌట్ ప్రకారము తీతములు యివ్వబడుచున్నవనియు, యిక ముందు ప్రభుత్వ స్కౌట్ ప్రకారం తీతములు ఇచ్చు ఉద్దేశముతో ముగ్గురు తెలియజేశారు

పశ్చిమ రాజ్యాల సమష్టి భద్రతాప్రణాళిక

తాటస్థ్యం వహించనున్నట్లు ఇండియా ప్రకటన

పారిస్, జనవరి 7 పశ్చిమ రాజ్యాలు ప్రతిపాదించిన సామూహిక సమష్టి భద్రతా ప్రణాళికపై ఓటింగులో తాటస్థ్యం వహించనున్నట్లు ఇండియా ఈ రోజున ప్రకటించినది

సమితి రాజకీయ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ భారతప్రతినిధి సర్దార్ కె ఎన్ మూర్తి ఇలా చెప్పారు

పశ్చిమరాజ్యాల తీర్మానం పల్లపు పొర్పశ్చిమాలమధ్య సైద్ధాంతికమైన విరోధమును పెంచగలదు శాంతిస్థాపనకై ప్రపంచదేశాలు సమైక్యం కావాలని ఉద్బోధిస్తూ క్రిందటివారాలు ఒక తీర్మానం ప్రవేశపెట్టడమైనది సమితి అధిపత్యంక్రింద ఉపయోగించే విధిత్రం పశ్చిమదేశాలు కొన్ని సైన్యదళాలు ప్రత్యేకించాలనే ప్రతిపాదన ఆ తీర్మానంలో ఉన్నది దానిని అంగీకరించని కారణంచేత ఆ తీర్మానం పై ఓటింగులోకూడా ఇండియా పాల్గొనలేదు ప్రపంచ ప్రజలందరు శాంతిని కాంక్షిస్తున్న సమయంలో సమితిపైనికి కర్తవ్యాలకే ప్రాధాన్యమివ్వడం ఉచితంకాదని ఇండియా అభిప్రాయం

"పైగా భద్రతామండలి విషయంలో మరో జనరల్ అసెంబ్లీ ఆదేశాలను పశ్చిమదేశాలు విధిగా పాటించాలనే నిబంధన కూడా లేదు జనరల్ అసెంబ్లీ ఆదేశాలను కొన్ని దేశాలు పాటించదమ్మనగా కొన్ని దేశాలు పాటించకపోవచ్చు అది అగ్రరాజ్యాలలో ఏ ఒక్కటి అభిమతాలకైనా విరుద్ధమైతే ప్రపంచ యుద్ధమే సంభవించే అపాయం ఉన్నది

కొరియా యుద్ధవిరమణ రాయబారాలు చాలనిదానంగా జరుగుతున్నవి, అయినప్పటికీ అరాయబారాలు సఫలమై కొరియాలో యుద్ధం నిలచిపోతుందనే ప్రపంచ ప్రజలు ఆశిస్తున్నారు

ఈనాడు అంతర్జాతీయ తీవ్రత తొలగిందడానికి, సుస్థిరంగా శాంతి నెలకొల్పడానికి విశ్వ రాజ్యసమితి తగిన కృషి చేయాలని ప్రపంచ ప్రజలందరూ కోరుతున్నారు ఇటువంటి తరుణంలో అంతర్జాతీయ తీవ్రత తొలగించడానికి కాక, ప్రాచ్య పశ్చిమ రాజ్యాలమధ్య వైషమ్యాన్ని పెంచడానికి దోహదమిచ్చే ప్రతిపాదనపై చర్చ కొనసాగించడం సమంజసమైనది కాదు"

పాకిస్తాన్ సమర్థన

పాకిస్తాన్ ప్రతినిధి ఆర్ ఎస్ ఖతారీ ఇలా చెప్పారు

పశ్చిమరాజ్యాల తీర్మానాన్ని పాకిస్తాన్ బలపరచుచున్నది ఈ తీర్మానంలో నిర్దేశింపబడిన సమష్టి భద్రతా చర్యలకు సభ్య దేశాలన్నీ కట్టుబడి ఉండాలనే నిబంధనలేదు ఈ హామీ పాకిస్తానకు సంతృప్తికరంగా ఉన్నది

సమష్టిచర్యల సంఘాన్ని రద్దు చేయాలనే సోవియెట్ ప్రతిపాదనను పాకిస్తాన్ అంగీకరించ లేదు భద్రతా మండలి ప్రత్యేక సమావేశం జరపాలంటూ కూడా రష్యా ప్రతిపాదించినది వీటో హక్కు ఉపయోగించకుండా ఉంటే మరియు పై అట్టి సమావేశం జరపడానికి అగ్రరాజ్యాలు అంగీకరిస్తే పాకిస్తాన్ హర్షిస్తుంది"

సోవియెట్ తీర్మానంపై బ్రిటిషు ప్రతినిధి సెల్విన్ లాయడ్ ఇలా వ్యాఖ్యానించారు —

"ప్రస్తుతం కొరియాలో జరుగుతున్న యుద్ధవిరమణ రాయబారాలను భద్రతామండలికి తూర్పు చేయడంవల్ల చేకూరే ప్రయోజనమేమీ లేదు యుద్ధవిరమణ రాయబారాలు సాధ్యమైనంత త్వరితంగా కొనసాగాలనే అన్ని పక్షాలు కోరుతున్నాయి ప్రస్తుత వివాదగ్రస్తంగా ఉన్న విషయాలపై భద్రతామండలి కోరన్న కొరియాలోని ఉభయపక్షాల సైన్యాధిపతులకు అంగీకారం కుదరడమే సులభం భద్రతా మండలి ఉన్నతి స్థాయిలో తిరిగి సమావేశాలు జరపడం మంచిదే కాని అట్టి సమావేశం రెప్పుడు జరుగవలసినది జనరల్ అసెంబ్లీ నిర్దేశించడం మాత్రం అంత సమంజసమైనదికాదు అంతర్జాతీయ తీవ్రత తొలగించాలనే రష్యా వాస్తవంగా కోరుతూ ఉన్నట్లయితే అందుకుగాను యీ నిమిషం నుంచే రష్యాలో కలసి కృషి చేయడానికి పశ్చిమ రాజ్యాలు సంసిద్ధంగా ఉన్నవి

రెండు సవరణ ప్రతిపాదనలకు పశ్చిమరాజ్యాల అంగీకారం.

పారిస్, జనవరి 7 సమితి రాజకీయ సంఘంలో సంయుక్తంగా ప్రవేశపెట్టిన 11 దేశాలు సమష్టి భద్రతా చర్యల తీర్మానం, అరబ్ ఆసియా రాజ్యాలు ప్రతిపాదించిన సవరణ నేడు ప్రాంతాలలో జరుపబడే చర్యల విషయంలో అంతిమ నిర్ణయం తీసుకునే అధికారం పశ్చిమ దేశాలకు ఉండాలని అరబ్ ఆసియా రాజ్యాలు ఆ సవరణ తీర్మానంలో ప్రతిపాదించినవి

సమితి జరిపే చర్యలు పశ్చిమ దేశాలలోని శాంతి భద్రతలకు భంగకరంగా ఉండకూడదని, పశ్చిమ దేశాలకు కొన్ని రాజ్యాలకు మిందని పద్ధతిలో అని జరిపే చర్యలు నిర్దేశించాలని సూచిస్తూ చిలీ, మెక్సికో, కొలంబియాలు సంయుక్తంగా మరొక సవరణతీర్మానం ప్రవేశపెట్టినవి సమష్టిచర్యల తీర్మానం ప్రతిపాదించిన 11 దేశాలు ఆ సవరణను కూడా అంగీకరించినవి.

నేడు రాజకీయ సంఘ సమావేశంలో

భారత విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిలు విద్యార్థి వేతనాలు

త్వరలో 10 లభించవచ్చు

బొంబాయి, జనవరి 7 పశుపోషణ, ఆటవిక శాస్త్రము, పట్టణాభివృద్ధి, విద్యనున్నత శాస్త్రాల్లో విద్య నభ్యసించడానికి త్వరలో బ్రిటిష్ కౌన్సిలు భారతీయులకు 10 విద్యార్థి వేతనాలు యిచ్చే అవకాశం వున్నది కామన్వెల్తు దేశాల వారందరికీ యిట్టి విద్యార్థి వేతనాలు యిస్తారు భారత ప్రభుత్వం వారితో ఆలోచించి ఈ విద్యార్థి వేతనాలు యిచ్చే పథకాన్ని బ్రిటిష్ కౌన్సిలు తయారు చేసిందని తెలుస్తున్నది భారత దేశములో ఈ శాస్త్రజ్ఞోపనా పరిశోధనలను పరిశీలించే నిమిత్తము ప్రతినిధులను పంపాలని భారత ప్రభుత్వం బ్రిటిష్ కౌన్సిలును కోరింది ఈ ప్రతినిధులలో మొదటివాడు ప్రొ॥ మూలే భారతదేశంవచ్చి వివిధ కేంద్రాల్లో పశుపోషణకు, దుష్ట పరిశీలనకు వృద్ధికి జరుగుతున్న కృషిని పరిశీలించారు ఇతర ప్రతినిధులుకూడా వస్తారు ప్రొ॥ మూలే బొంబాయిదగ్గర పాలపర ఫారాలు జరుగుతున్న కృషిని ప్రశంసించారు పశు పోషణకు సూచనలు చేశారు ప్రొ॥ మూలే ఆహార శాఖ మంత్రి శ్రీ మస్తీగారిని కలిసి కొన్ని భారతదేశ వ్యవసాయ, ఆహార సమస్యలను చర్చించారు

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నిక

జనరల్ ఐసెన్ హోవర్ ప్రకటన

పారిస్, జనవరి 7: రాజకీయ రంగంలో కృషి చేయడానికి శలవుకి తిరిగి రమ్మంటూ అడేంపబడితే పర్యంతరు యూరపులోని మిత్రదేశాల చర్య సైన్యాధిపతి పదవికి రాజీనామా సమర్పించగోరడం లేదని జనరల్ ఐసెన్ హోవర్ నేడిక్కడ ప్రకటించారు

అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఎన్నికలో ఐసెన్ హోవర్ పేరు ప్రతిపాదించమన్నట్లు ఆ పార్టీ కాయకుడు సెనేటర్ కౌబుట్ లాడ్జి నిన్న వాషింగ్టన్‌లో చెప్పారు ఏ సందర్భంతో సైనా అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయ దలచడంలేదని మాత్రం ఐసెన్ హోవర్ చెప్పలేదు.

టారిఫ్‌బోర్డు సభ్యులు

న్యూఢిల్లీ, జనవరి 7 శ్రీ ఎల్ మెహతా అధ్యక్షుడుగా ఇండియన్ టారిఫ్ కమిషన్ నియమింపబడినట్లు భారత ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది శ్రీ మెహతా ఇప్పుడు ప్లానింగు కమిషన్‌లో సభ్యులుగా వున్నారు

శ్రీ మెహతాకాక మరి యిద్దరు సభ్యులు ఈ కమిషన్‌లో పని చేస్తారు ఒకరు, డా బి బి నారాయణస్వామి, రెండోవారు, డా ఆదార్కర్ వీరిద్దరు నూడా ఇప్పుడు టారిఫ్ బోర్డు సభ్యులుగా వున్నారు

కొత్త మెంటు గత సమావేశంలో ఆమోదించిన టారిఫ్ కమిషన్ చట్టం ప్రకారం యీ కమిషన్‌లో 5 గురు సభ్యులు వుండాలి ప్రభుత్వం ఇప్పుడు ముగ్గురు సభ్యులతో మాత్రమే దీనిని ఏర్పాటు చేశారు తక్కిన సభ్యులను నియమించడం జరుగుతుందని, అప్పుడు వారి పేర్లు ప్రకటింపబడగలవని ప్రభుత్వంవారి యీ ప్రకటనలో పేర్కొనబడినది

ప్రసంగిస్తూ కెనడా ప్రతినిధి స్టూవర్ట్ గార్నన్ ఇలా చెప్పారు -

"సమష్టి భద్రతా చర్యల తీర్మానము లక్ష్య సాధనకు దోహదం చేసేవిగా ఉన్న కారణంచేత ఆ రెండు సవరణ తీర్మానాలను అంగీకరించదగినవి ఈ రాజ్యాలన్నీ ఇక సవరింపబడిన మా సంయుక్త తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగలవని ఆశిస్తున్నాము"

భద్రతా మండలి ప్రత్యేక సమావేశం జరపాలంటూ సోవియెట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, బ్రాజిల్ దేశాలు నేడు ఒక సవరణ తీర్మానం ప్రతిపాదించినవి "ప్రస్తుతం అంతర్జాతీయ రంగంలో తీవ్రత తొలగిందదానికి విజయవంతంగా కృషి చేయగలిగిన సమయం నిర్వచిదప్పుడు భద్రతా మండలి ప్రత్యేక సమావేశం జరుపవచ్చు"నని ఆ సవరణ తీర్మానంలో ఉన్నది అట్టి సమావేశంలో అంతర్జాతీయ తీవ్రత తొలగించే మార్గాలు అన్వేషించవచ్చునని కూడా దానిలో ఉన్నది

పర్షియాతో సమాధానానికి ప్రపంచ బ్యాంకు ప్రయత్నాలు

టెహరాన్, జనవరి 7 పర్షియా ప్రభుత్వంతో సమాధానం కుదుర్చుకొనటానికి ప్రపంచ బ్యాంకు ఇంకా ప్రయత్నిస్తున్నదని బ్యాంకు అధ్యక్షుల శాఖ ఉద్యోగి ప్రొఫెసర్ నేడిక్కడ ప్రకటించారు బ్యాంకు ఇచ్చే అప్పుకు హామీగా పర్షియా జాతీయ నూనె కంపెనీ ఆదాయంలో పాలుగోరుతున్నదని ప్రత్యేకించాలని బ్యాంకు చేసిన ప్రతిపాదనకు పర్షియా జవాబివ్వవలసి ఉన్నది

భారీగా పరుపు కొనే వారికి కొంచం చవకగా నూనె అమ్ముతానని జాతీయనూనె కంపెనిచెసిన ప్రతిపాదనను కూడా తాము గమనించినట్లు ప్రొఫెసర్ జెల్లడించారు. పర్షియానూనె కమిషన్ కార్యదర్శి హసేనీ ఈ అంశాన్ని ధృవపరుస్తూ, పర్షియా తన నూనె ఆదాయంలో పాలుగోరుతూ తరగు ప్రత్యేకించబడునని సూచించారు

సమాధానానికి రావలసిందని పర్షియా పార్లమెంటు స్పీకర్ వ్రాసిన లేఖకు ప్రధాని మొసాదిక్ నేడు జవాబిస్తూ సమావేశంలో కాంతి ద్రవిలు ఉన్నప్పుడే తాను వస్తానని తెలియజేశారు,

ఫరూక్ విశ్వవిద్యాలయం

అలెగ్జాండ్రియా, జనవరి 7 అలెగ్జాండ్రియాలోని ఫరూక్ విశ్వవిద్యాలయం వచ్చే బుధవారంనాడు తిరిగి తెరవబడుతుందని నేడిక్కడ ప్రకటన జరిగినది క్రిందటి నెల విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రదర్శనాలు జరిపిన కారణంచేత దానిని మూసివేయవలసినదని ప్రభుత్వం ఉత్తర్వు చేసినది

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో.. (రజిస్టర్డ్)
సర్వమేహవ్యాధి రోగనిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స
కేసులు జరిగితే
రెడ్డి అండ్ కో., గోదావరి
(పశ్చిమగోదావరి జిల్లా)

SWISS WATCH Company
Marine Drive, Bombay 1
ప్రతి వారికి నూతన సంవత్సరమున సంతోష సౌభాగ్యములు కలుగునాక యని కోరుచున్నాము మా బ్రాంచిన ప్రతి అర్థరుకు వెంటనే ఉచితంగా ఒక ప్రత్యేక బహుమతి యివ్వబడును

నవరణ

ఆంధ్ర దినపత్రిక 9-1-52 తేదీ 3-వ పేజీ 7, 8 కాలములలో "విజ్ఞాపన" అనే శీర్షికతో తెలుగు నియోజకవర్గాలు ఎన్నికకు ప్రకటన యందు, అభ్యర్థి పేరు "పట్టాపు కొండయ్యకు" బదులు "కాశీ పట్టాపు కొండయ్య" అని తప్పుగా కొనవలెను

వేలం ప్రకటన

కాకినాడ కాపురస్తులు శ్రీపాద రామయ్య అనే పేరుతో వ్యవహరించే వ్యాపారములో ఆంధ్రా బ్యాంకు కాకినాడవారికి మెపర్సు శ్రీపాద రామయ్య 5-1-53 తేదీవాటికి యివ్వవలసిన మొత్తము రు. 25,697-8-0 లకు వారివల్ల సెక్యూరిటీగా యివ్వబడిన మందులు వగైరాలను పదరు కాకినాడ యందు కాకినాడ, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నములలో ఉదయము 9 గంటలకు రామయ్యగారి గోడవునులవద్ద బహిరంగముగా వేలము వేయబడును కావున కొనదలచినవారు వేలమునకు హాజరై పరకులు ఖరీదు చేసుకొనవచ్చును మిగతా వివరములు ఆంధ్రా బ్యాంకు కాకినాడ ఆఫీసువారి వద్ద తెలిసికొనవలెను

కాకినాడ - శుక్రవారము 18-1-52
శనివారము 19-1-52
విజయవాడ - మంగళవారం 22-1-52
రాజమండ్రి - సోమవారము 21-1-52
విశాఖపట్నం - ఆదివారము 20-1-52

ఏజంటు,
ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్,
ఆంధ్రా బ్యాంకు, కాకినాడ 7-1-52

మలుబంధంలో నివారణతో మెచ్చుకొనేది
బ్రూక్‌లాక్స్
విరేచనకారి-కమ్మని చాక్లెటు

పిల్లలకూ పెద్దవారికి అదర్శప్రాయమైన విరేచనకారి అదిగో! మూత దానికొక రుచిలోగూడా బ్రూక్‌లాక్స్ తియ్యని చాక్లెటవలె వుంటుంది. ఎంత లాంగని మలబద్ధకాన్నైనా అతిత్వరగా పూర్తిగా హాయిగా నివారిస్తుంది
బ్రూక్‌లాక్స్ చేతికి కాకబడ్డంతో తయారవుతుంది. అలాగా శుభ్రంగా ఉండడానికి వెండికాగితం చుట్టబడుతుంది.
ఒక్క రాత్రిలో ఫలితం
వెస్ట్‌మినిస్టర్ లేబొరేటరీస్ లిమిటెడ్,
లండన్ వారి తయారీ
ఏజంట్లు
ఓరియంటల్ మెర్కంటైల్ ఏజన్సీ
99 A ఆర్మీనియన్ వీధి మద్రాసు 1
SISTAS—WL—30—TEL

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు
సీజన్ డిపాజిట్లు
హెడ్ఆఫీసులోను బ్యాంకు బ్రాంచీలలోను సుబ్రపుతు సీజన్ డిపాజిట్లు మూడు నుండి అనుసెలలవరకు రు 10,000/-లు అంతకు పైబడి మొత్తములు దీనిపై వడ్డీరేట్లు తీసుకొనబడును.

3 & 4 నెలలకు	సం 1-కి 2½%
5 నెలలకు	,, 2¾%
6 నెలలకు	,, 3%

(అట్టి డిపాజిట్లు 1952 డిసెంబరు 30-వ తేదీ తరువాత నిలవయుండనీయబడవు)
(బోర్డు వారి అనుమతిని)
ఎన్ గోపాలఅయ్యర్,
కార్యదర్శి

6-1-52 తేదీ పత్రిక నేడు అమ్మకానికి దొరకును
PAPER CINEMA WEEKLY
కలైనేశన్
సంపాదకులు- వి.డి.సింగారం
Managing Editor TORPEDO. Assistant Editor WILLINGTON.
ఒక్కొక ప్ర

ఎన్నికల ప్రకటన

శ్రీకాకుళం పార్లమెంటు

నియోజకవర్గ ఓటర్లు పుష్పగుర్తుగల పెట్టెలో తమ ఓటు తయారుచేయండి

స్వతంత్ర అభ్యర్థి

కొడ్డుపల్లి రాజగోపాలరావు

ఉదయవార్త అర్థరు విచ్చి నేడే తెప్పించుకొని లాభము పొందండి

5 పైసలతో నడచు రేడియో

కేవలము 25-0 0 లోనే

ఉదయుడుకువార్తలు ఉదయించుదుంపాటలు వర్యములు ఉపహారకథలు విని ఆనంద మొందవలెనన్న నేడే ఆర్థరువిచ్చి తెప్పించుకొని ఆనంద మొందండి స్పేర్లాగ్ ఇంకను కావలసినవస్తువులు పెంటనే ఉచితముగా ఇవ్వబడును పెల-పావర్ పుల్ సెట్ (1నం) 30-0-0 సాధారణమైనది (2నం) 25 0 0 సూచన తమఅభిప్రాయము ఇంగ్లీష్‌లో నైన హిందీలోనైన స్పష్టముగా వ్రాయండి

VIGYAN KENDRA (A P M)
JULLUNDUR CITY (E P)

అమృత ప్రాస

సర్వమేహములు మేహపొడలు ఉరిడీద దర్మవ్యాధులు మందబుద్ధి, కీళ్ల నొప్పులు వడుము నొప్పులు కాళ్ల చేతులు మంటలు తిమ్మిరెక్కలు మొదలగునవి హరించి రక్తమును శుద్ధిపరచి వృద్ధినొందించును 20 తు దర్వా రు 3/8/ పి పి రు 0 14 0 లు

వైద్య దూబసుంట సుబ్రహ్మణ్యం

ఇండియన్ మెడిసిన్ హౌస్

బకింగ్ హాంపేట - విజయవాడ 2

(అమ్మి లాకు పక్క)

ప్యూమిలెట్

రుచ్యమైనది

గొంతు జబ్బులకు

దేవదారు సంబంధమైనది

ఊపిరితిత్తులకు, గొంతుకను అంటురోగములనుండి రక్షించును

BENGAL CHEMICAL

కలకత్తా బొంబాయి కాన్పూరు

మదరాసు యేజంట్లు:

ఎ దేశాయ్ గాండర్ & కం

41 బందరు వీధి, మదరాసు

కుష్ఠు * బొల్లి

దద్రు తామరమచ్చలు, సిరా, సవాయి వ్యాధులకు, గ్యారంటీతో క్యాటలాగుతో చితిలి వి రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రీరాము" గోపాలపురం, తూ గోదావరి

పెంపుడు జంతువుల ప్రదర్శనం

గవర్నరుచే ప్రారంభం

మదరాసు, జనవరి 7 మదరాసు కార్పొరేషన్‌వారు ప్రథమతః ఆరంభించిన పెంపుడు జంతువుల ప్రదర్శనమును మదరాసు గవర్నరు శ్రీ భాష్యనగర్ మహారాజాగారు నిన్న ఉదయం ప్రారంభించారు

మేయరు శ్రీనివాస్ సిబగతుల్లాగారు స్వాగతమిస్తూ ఈ ప్రదర్శనం జనవరలో ఎన్నికల హోరునుండి ప్రజలకు ఆటవిడుపు ఇచ్చే నిమిత్తం ఏర్పాటు చేయబడిందనీ, నీటిసమస్య చేరీల అభివృద్ధి గూర్చి కార్పొరేషన్‌కు శ్రద్ధలేదని భావింప కూడదన్నారు

ప్రదర్శనమును ప్రారంభించిన తిరువాంకూర్ గవర్నరుగారు, కమిషనర్ మేయరుతోకలిసి ప్రదర్శనమును దూచారు

ఎక్కువ జంతువులు లేకపోయినా జంతువులను పెంచేవారిలో చూచేవారిలో ఆసక్తిని కనిపించింది

చతుర్థ విద్యావిషయిక ప్రదర్శనం

మదరాసు, జనవరి 7 చతుర్థవిద్యావిషయిక ప్రదర్శనం ఈనెల 9 వ తేదీన సైదాపేట టీచర్సు కాలేజీలో జరుగుతుంది ఈ సంవత్సరం ప్రదర్శనం మదరాసు రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతున్న కృషిని చిత్రించేటట్లు ఏర్పాటు చేశారు

టీచర్సు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రదర్శనం ఏర్పాట్లను పత్రికా ప్రతినిధులకు చూపించారు ఇదివరకంటె ఈ సంవత్సరం ఎక్కువ స్కూళ్లు, కళాశాలలు పాల్గొంటున్నాయి

విశ్వవిద్యాలయ ప్రతినిధి వర్గం

మదరాసు, జనవరి 6 కామన్ వెల్త్ విశ్వవిద్యాలయప్రతినిధులు నిన్న రాత్రి ఆడయార్ కళాక్షేత్రంలో శ్రీమతి ఎ కారదాదేవిగారి నాట్య ప్రదర్శనమును చూచారు అంతకుపూర్వం శ్రీమతి ఎస్ కల్పకంగారి వీణ ప్రదర్శనం, శ్రీ వి కృష్ణమూర్తి శాస్త్రిగారి గోటు వాయిద్యప్రదర్శనం జరిగింది కళాక్షేత్రం తిరుపుర డా॥ జె హెచ్ కజిన్సు అతిథులకు స్వాగత మిచ్చారు ప్రతినిధి వర్గం తిరుపుర లండన్ విశ్వవిద్యాలయానికి చెందిన డా డి డబ్ల్యు లోగన్ కృతజ్ఞత తెలిపారు

నగరంలో పోలింగ్ ఏర్పాట్లు

మదరాసు, జనవరి 7 తిరువెర్గూడ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన చాకలిపేట, పెరంబూర్, చూళైనగర అసెంబ్లీ నియోజకవర్గములలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలుస్తోంది జనవరి 9 తేదీకల్లా 8 వేల బాలెటు పెట్టెలు పోలింగ్ కేంద్రాలకు చేరుస్తారు 11 వ తేదీన పోలింగ్ ప్రారంభమయ్యేముందు బాలెటు పెట్టెలు ఖాళీగ వున్నట్లు అభ్యర్థులకు, ఏజంట్లకు చూపించి సీలు వేసి ఎక్కడ వుంచవలసిన వాని చోట వానిని వుంచుటకప్పుడు మరో పనిలేదు పోలింగ్ పిబ్బంది, ఇతరుల సౌకర్యార్థం అలోజన గవర్నమెంటు ట్రాన్స్‌పోర్టు బస్సులు ఉదయం 4 గంటల నుండే తిరుగుతాయి

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

మద్రాసు

ఆడిటు కౌంటులయిన్న లెక్కల ప్రకారము ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌కు 1951 వ సం॥కు డిపాజిటర్ల వడ్డీ, జీతములు వగైరా చెల్లించిన పిమ్మటకు, ఇతర ఖర్చులన్నియు పోగాను, రు 2,00 000 లు కన్‌టిన్‌జెంట్ ఫండుకు బదిలీచేసిన పిమ్మటను సెక్యూరిటీల అమ్మకమువీద నష్టమునకు రు 4,75,000 లు పరిహరించిన పిదపను, నీబ్బందికి బోనసు క్రింద రు 1,56,000 చెల్లించిన పిమ్మటను, రు 16,76,774 లు నికరలాభము వచ్చినది గతి పాలునుంచి జమ వచ్చినది రు 81,961 కలుపుకొనగ మొత్తము లాభము రు 17,58,735 ఈ మొత్తమును దిగువరీతిని వినియోగింప డైరెక్టరు వాటాదారులకు సిఫారసు చేయదలచియున్నారు వారు ఈ పాలు యొక్క ప్రయోజనపు లాభములనుంచి చెప్పిన శాస్త్రీయ వినియోగములు వీటిలో చేరియున్నవి

(1) ఈ పాలుకు పాలు పరి 12% వ డివిడెండు, బోనసు చెల్లించుటకు రు 6,56,000

(2) సింకింగ్ ఫండుకు ట్రాన్సుఫరు చేయుటకు రు 7,50,000

(3) పన్నులకు ఏర్పాట్లు రు 2,60,000

(4) ఆవరణ ఖాతాకు ట్రాన్సుఫరుకు రు 25,000

(5) మరుసటి పాలుకు చేర్పుటకు రు 87,735

తెలంగాణా, కమ్యూనిస్టు పార్టీలో భేదాభిప్రాయాలు

సూర్యాపేట, జనవరి 8: తెలంగాణా కమ్యూనిస్టు పార్టీలో అభిప్రాయ భేదాలు ఏర్పడి చేటి ఎన్నికల దృష్ట్యా కూడా పార్టీ ప్రముఖ వ్యక్తులలో పనిచేయకపోగా లేదని, ముఖ్యంగా ఈ అభిప్రాయ భేదాల ఫలితాలు నల్లగొండ వరంగల్ జిల్లాలలో ప్రత్యక్షంగా అనుభవించడం జరుగుతోందనీ, పార్టీ ప్రముఖులంతా రావి నారాయణరెడ్డి గారి వైఖరిలో సుతరాం ఏకీభవించుట లేదనీ, ఎన్నికల అనంతరం తెలంగాణా కమ్యూనిస్టుపార్టీలో పెద్ద ఎత్తున మార్పు గావింప బడుతుందనీ అతి సన్నిహిత రాజకీయ వర్గాల ద్వారా నమ్మకంగా తెలుస్తున్నది

ఇటీవల రావి నారాయణరెడ్డిగారు నల్లగొండ జిల్లాలో పర్యటన సల్పుతానని తెల్పి, రాలేక పోవడానికి కూడా ఇదే కారణమనీ ఇక్కడి అభిజ్ఞవర్గాల భావం వారు విడుదలైన వాటినుండి చేటి వరకు నల్లగొండ జిల్లా పర్యటన సల్పనే లేదట వరంగల్ ప్రాంతంలోనే వారు ప్రచారం గావిస్తున్నారు

కమ్యూనిస్టు పార్టీపై ఆంక్ష

రావి నారాయణ రెడ్డిగారి అభిప్రాయం

హైదరాబాదు, జనవరి 6 "రెండు నెలలకు పైనుండీ తెలంగాణాలో శాంతి నెలకొన్నది కాబట్టి, అన్న మాట ప్రకారం, ప్రభుత్వం వారు కమ్యూనిస్టుపార్టీపైనా, ఆంధ్రమహాసభపైనా ఆంక్షలు తొలగించి, వారు చట్టబద్ధంగా వ్యవహరించడానికి వీలు కలిగించవలె"నని కమ్యూనిస్టు అగ్రనాయకుడు రావి నారాయణ రెడ్డి గారు ఇవాళ ఇక్కడ చెప్పారు

తమ వద్ద నున్న మందుగుండు సామగ్రిని, ఆయుధాలనూ ప్రభుత్వానికి అప్పగిస్తేనే గాని ఆంక్ష ఎత్తివేసే విషయం ప్రభుత్వం తలపెట్టబోదని ముఖ్యమంత్రి వెల్లోడీగారు చేసిన ప్రకటనకు రెడ్డిగారు ఆశ్చర్యం వెలిబుచ్చారు

"కనీసం రెండు మూడైనా తెలంగాణాలో శాంతి నెలకొన్నట్టయితే కమ్యూనిస్టుపార్టీ పైన ఆంక్షఎత్తి వేయడానికి ఆక్షేపణ ఉండదని సంస్థానాల మంత్రి శ్రీ యస్ గోపాలస్వామి అయ్యంగారూ, హైదరాబాదు ముఖ్యమంత్రి వెల్లోడీగారూ ఇదివరలో ఒకసారి అన్నారు ఆమాట ప్రకారం వారిప్పుడు వచనమివ్వాలి" అని నారాయణరెడ్డిగారు చెప్పారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం

కేంద్ర ప్రభుత్వం తీసుకొనే యోచన

హైదరాబాదు, జనవరి 6: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని దక్షిణాది కంటికి కలిపి హిందీ విశ్వవిద్యాలయంగా చేసే ఉద్దేశ్యంతో దానిని తమ స్వంత నిర్వహణకింద తీసుకొనే విషయాన్ని భారత ప్రభుత్వంవారు యోచిస్తున్నట్లు ఇవాళ అధికారరీత్యా తెలియవచ్చింది

భారతీయభావను బోధనాభ్యసన భాషగా చేసుకొన్న విశ్వవిద్యాలయాలలో భారతదేశంలో కల్లా ఉస్మానియా విశ్వవిద్యాలయమే మొట్ట మొదటిది

ఉస్మానియా విశ్వవిద్యాలయం దక్షిణాదికంటికి మొదటి తరగతి హిందీ విశ్వవిద్యాలయంగా పెంపొందవలెనని తాము అభిలషిస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇటీవల హైదరాబాదుకు వచ్చియున్నప్పుడు ఒకానొక బహిరంగసభలో చెప్పియుండినారు

ఈ విశ్వవిద్యాలయానికి 3 కోట్ల రూపాయల విరాళమివ్వడానికి తమ సమ్మతి తెలుపుతూ నిజాం ప్రభువు ఇటీవలనే ఒక ప్రకటన చేశారు

కోదండరామ క్రతువు

తెనాలి తాలూకా వడిగడ్డపాలెంలో, వానుదాసాశ్రమమైన శ్రీ పాదు కాక్షేత్రమున, శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘ యాజమాన్యమున పుష్య బహుళ నవమి (21 1-52) సోమవారం మొదలు మాఘశుద్ధ పంచమి గురువారం [31-1-52] వరకు భగవద్భాగవతాచార్య కైంకర్య రూపముగ జపాహ్నిక దీక్షతో 24 పాదుకాపట్టాభిషేకములు, 24 శ్రీరామపట్టాభిషేకములు ఆపాతురీలక్ష హోమము, లక్ష తులసీదళార్చన వానుదాస జయంతి ఉత్సవము జరుపబడును

కీ॥ శే॥ విబ్రది నారాయణ రావుగారు

కడప, జనవరి 6 రిటైర్డ్ తహసీల్దారు విబ్రది నారాయణరావుగారు గతరాత్రి తమ కుమారునియింట ఆకస్మికముగా గుండె ఆగి చనిపోయారు వీరి వయస్సు 64 సం॥ రాలు వీరికి భార్య ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు మనుమలు మనుమరాండ్రును, అపారమైన బంధుమిత్రులు ఉన్నారు ఈ మధ్యాహ్నం అంత్యక్రియలకు చాలామంది మిత్రులు బంధువులు హాజరైనారు

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras

ఎన్నికల్లో ఓడిపోయిన మంత్రులు

రాజీనామా నివ్వవలసిన అవసరంలేదని ప్రధాన అభిప్రాయం

"కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకూ ఇప్పటి మంత్రివర్గం ఉండక తప్పదు"

మదరాసు, జనవరి 8 మదరాసు అసెంబ్లీకి ఉదయగిరి నియోజకవర్గం నుండి అధ్యక్షులు నిలబడి ఓడిపోయినందున ఆర్థికమంత్రి శ్రీ కొజవాడి గోపాలరెడ్డిగారు మంత్రిపదవికి రాజీనామా ఇవ్వవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి అన్నారు

శ్రీ కుమారస్వామిరాజాగారు నిన్న ఉదయమే రాజపాళయంనుండి తిరిగి వచ్చారు

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయినందున శ్రీ గోపాలరెడ్డిగారు మంత్రిపదవికి రాజీనామా ఇవ్వవలసిన అవసరంలేదని తన అభిప్రాయమని అన్నారు

రాజ్యాంగము ననుసరించి పరిశీలించాను రాజ్యాంగరీత్యా గోపాలరెడ్డిగారు రాజీనామా నివ్వ నవసరంలేదు మంత్రిగా వుండుటవల్ల రాజ్యాంగరీత్యా అమర్యాద కాదు ఇవి జనరల్ ఎన్నికలు మిగిలిన ఫలితాలు ఎల్లావుంటాయో చెప్పలేము ఓడినమంత్రి వెంటనే రాజీనామాఇవ్వ నవసరంలేదు

మాటవరవకు కాంగ్రెసుకు మెజారిటీ రాదనుకున్నా ప్రస్తుత మంత్రివర్గంవున్నపాళంగా రాజీనామా ఇవ్వ నవసరంలేదు కొత్తప్రభుత్వం ఏర్పడేవరకు ఉద్యోగధర్మమును నిర్వహించవలసి వుందన్నారు.

ఈ సందర్భంలో బ్రిటిషు పార్లమెంటరీ సాంప్రదాయంగూర్చి చెపుతూ ఎన్నికల్లో అధికారంలో వున్న పార్టీకి మెజారిటీ రానప్పుడు మంత్రులు రాజీనామా ఇస్తారని శ్రీ కుమారస్వామిరాజా అన్నారు మంత్రివర్గమును ఏర్పాటుచేయుటకు తగినంత బలంతో కాంగ్రెసుపక్షులు ఎన్నికలవుతారని వారు ఆశించారు

భారతదేశంలో సార్వజనిక వోటింగు

అయుక్తముకాదని రాజకుమారీ అమృతకౌరు సమర్థనము

తిరువనంతపురం, జనవరి 7: ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రి రాజకుమారీ అమృతకౌరు నేటి సాయంకాలము తిరువనంతపురములో తిరువాంకూరు కొచ్చిన క్షయనివారణ సంఘ యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు "దేశములోని ప్రజారోగ్య రక్షణశాఖను విస్తరింప జేయుటకుగాను ప్రజలు తమ శక్తికొలదితో డ్డడి ద్రవ్యసహాయము చేయవలెను"

"ఇప్పుడు యీ సభలో ద్రవ్యమును సమర్పించెదేవారు సమర్పించవచ్చున"ని ఆమె కోరగా సభలో చాలామంది కొంత మొత్తమును సమర్పించారు

నేటి సాయంకాలము తిరువనంతపురపు మ్యునిసిపాలిటీ తరపున మేయరు ఫెర్నాండెజ్ గారు అమృతకౌరుగారికి పసిమ్మపత్రమును సమర్పించారు ఈ సందర్భములో మేయరొసంగిన ఉపన్యాసానికి ప్రత్యుత్తరముగా అమృతకౌరు యిలా చెప్పారు

భారతదేశంలో కోట్లకొలది ప్రజలు నిరక్షరులైదరువు లాని వారైయుండుట వల్ల యుక్తవయస్సువచ్చిన ప్రతివానికీ వోటింగు హక్కును కలుగజేయటం అవ్యక్తమని పరిశీలించి రాజ్యాంగవాదు చాలామంది ఆక్షేపించారు నేను కూడా ఆవిషయములో పందిహిస్తూ ఉన్నాను కాని, సార్వజనిక వోటింగు హక్కును కలుగజేయడం న్యాయమైన యుక్తమైన పద్ధతి యేయని చెనిప్పుడు గ్రహిస్తున్నాను ప్రజలు తమ కిష్టమైన ప్రతినిధులను తాము ఎన్నుకొనే స్వాతంత్ర్యమును వారికి కలుగజేయని యెడల, యింతకాలమునుండియు మనము పోరిస్తున్న ధర్మకూర్తులకు కటుబడి ప్రవర్తించిన వారము కాగలము"

అనేకరాజకీయ సిద్ధాంతాలు ప్రబలముగ ప్రచారమవుతున్న సమయంలో మనకు యీ ఎన్నికలు తటస్థించాయి మనమనుటకు మనకు ఒక్కటే రాజకీయ సిద్ధాంతం ఉంది దేశములో ఉన్న ప్రజా దారిద్ర్యాన్ని నిర్మూలించాలి ప్రజలలో ఉన్న మూఢాచార పిశాచమును అజ్ఞానమును పారదోలాలి నేటి ప్రపంచంలో అభివృద్ధికి అభ్యుదయానికి దారితీయాలి ముందుకు సాగకుండా స్థబ్దంగా ఉండడానికి వీలు లేదు దేశం అంతటికీ, క్షేమకరమైన దానిని గ్రహించి అనుసరించాలి అంతేకాని ప్రత్యేక కులాభిమాన వర్గాభిమానాలతో ప్రవర్తించ కూడదు విద్యల ఆరోగ్యాభివృద్ధి విషయములో ప్రత్యేకంగా శ్రద్ధవహించాలి అంగుళారక్షకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన విధంగా తిరువాంకూరు సంస్థాన ప్రభుత్వం కూడా ఒక కమిటిని ఏర్పాటు చేయవలెను

హరిజనుల శ్రేయోభివృద్ధి కార్యక్రమం

గత ఏడాది ప్రభుత్వ కృషి వివరణ

మద్రాసు, జనవరి 8 1949 50 సం॥ లో హరిజన క్షేమ శాఖవారి పరిపాలనమూర్చి మద్రాసు ప్రభుత్వం నివేదిక ఇల్లా తెలుపుతోంది తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, కొంగల్పట్టు తంజావూరు, రామనాథపురం, తిరువల్వేలి మలబారుజిల్లాలలో హరిజన క్షేమకార్యక్రమాలకోసం 8 లక్షల డెప్యూటీ కలెక్టర్లు, మిగతా జిల్లాలలో నీలగిరిలో మినహాగా సీనియరు తహసీల్దార్లు నియమింపబడ్డారు వివిధ జిల్లాలలో 8 72 ఎకరాల ప్రభుత్వ భూమి 191 బోర్లు ఇట్టు కట్టుకు సేందుకు ఇవ్వబడింది రూ 80,858-12-5 వెచ్చించి ప్రయివేటు యజమానులు గూడు నిర్మాణంచేసి 41 5 లక్షరాలు 561 ఇండ్లస్థలాలకు ఏర్పాటు చేయబడింది ఇంగులో రూ 17,541 13 4 ప్రభుత్వమూ, రూ 18,811 15-8 దరఖాస్తు దారులు భరించారు భూమి సేకరణ శీఘ్రంగా జరుగుతుందని, ఆశంపబడుతోంది అసలుఏమీ ఇచ్చుకోకుండా వారికి ప్రభుత్వం ఉచితంగా పనిచేసే స్థలాలు ఇవ్వబడ్డాయి పాలు చిలర రూ 1,00 975 బకాయిలు వసూలు కావలసిందిఉంది ఎంత వీలైతే, ఎంత దరఖాస్తుదారులు ఇచ్చుకోగల్గితే అంతా బకాయిలు వసూలు చేయవలసిందిగా ఉత్తర్వు చేశారు:

ఆదివరకు 1,205 హరిజన క్షేమ పాఠశాలలు ఉండగా ఈ సాలున 93 పాఠశాలలు కొత్తగా స్థాపించబడగా 8 మూసివేయబడినవి అనగా ఈ ఏటి చివర 1,290 పాఠశాలలు ఉన్నవి

పాఠశాలల్లోని బాలబాలుర సంఖ్య 94,950 నుంచి 98,744 పెరిగింది వాటిలో 2,884 మంది ఉపాధ్యాయులు ఉన్నారు అందులో 48 మంది శిక్షణపొందని ఉపాధ్యాయులు స్కూళ్ళ మరమ్మతులకు రూ 89,749 వెచ్చింపబడ్డది

మధ్యాహ్నంవేళ 1,282 పాఠశాలల్లో 1,228 బళ్ళల్లో భోజనం పిల్లలకు పెడుతున్నారు ఈ సాలు 87,889 పిల్లలకు రూ 12,52,497-4 10 వెచ్చించి భోజనాలు పెట్టబడినవి ఈ సాలున ఉచితవేతనాల క్రింద 13,969 మందికి రూ 5,46,902 ఇవ్వబడింది పరీక్షల రుసుం క్రింద 1,812 మంది పిల్లలకు 22,554-8 0 రుసుంరాయి చేయబడింది 466 మందికి రూ 6,505-8-0 విలువగల మినహాయింపు లివ్వబడినవి మళ్లీ ఇచ్చేందుకు అనుగుగా 80 మందికి రూ 1,412 మొత్తం 54 మందికి రూ 2,165 అడ్వాన్సుగాను ఇవ్వబడింది హరిజనక్షేమాధికారి రూ, 84,866 గ్రాంటు, పిల్లల పుస్తకాలు కొనడానికి రూ 5,780 కలెక్టర్లు పిల్లలకు మంజూరు చేశారు

హాస్టళ్లు

8,580 మంది పిల్లలు ఉండడానికి 350 విద్యార్థి వసతిగృహాలకు ప్రభుత్వం రూ 12 84,036 మంజూరు చేసింది 28 హాస్టల్సుకు రూ 3,140 మంజూరు చేసింది ప్రభుత్వం 12 హాస్టల్సు నడుపుతోంది విద్య నిమిత్తం రూ 54,03,403 4-11 ఖర్చు అవుతోంది

వెనుకపడిన జాతులకోసం పూర్వ సంవత్సరం లక్ష రూ లు ఉన్న గ్రాంటు ఈ సాలు రూ 5 లక్షల వరకు పెంచబడింది 2,908 విద్యార్థులకు ఉచితవేతనాలు ఇవ్వబడినవి రూ 50 వేలు మధ్యాహ్నం భోజనానికి ఏర్పాటు చేయబడినది సామ్మి చాలనందున కాలేజ స్కాలర్ షిప్ల క్రింద కూర్చబడింది గ్రామోద్ధరణ మంత్రి అధ్యక్షుడుగా 16 గురు సభ్యులతో వనుకబడినజాతుల సలహాసంఘం ఏర్పాటు చేయబడింది

క్రొత్తనూతులు త్రివ్వడానికి పాతనూతుల మరమ్మతులకు రూ 4,16 495 8-7 ఖర్చు చేయబడ్డది మద్రాసు నగరంలో హరిజనుల నివాసాల పారిశుధ్యానికి, స్కూళ్ల మరమ్మతులకు రూ 54,045 ఖర్చు చేయబడింది

భూములు

కొన్ని అర్హమైన తెగలకు కాస్త తంగా భూములు ఇవ్వడంలో ఉన్న విషయం లోలగించబడింది తూర్పు గోదావరిలో కాలుకు యిచ్చిన భూమి 232 31 ఎకరాలలో 175 05 ఎకరాలు పాసులోకి తేబడినది అదిఆంధ్రులు, క్రయిస్తవులు సంఘాలుగల రిజిష్టర్డు సొసైటీలకు 1359 ఫసలీలో రూ 76,322 5 7 పస్తుకు కౌలు కివ్వబడింది

ఏనాదులకు సహాయం

చిత్తూరుజిల్లా ఏనాదులకు 8 పాఠశాలలు పనిచేస్తున్నవి యానాది కాలనీల సంఖ్య 113 జనాభా 6,532 కాలనూవ పరిస్థితులు బాగా లేవు ఇందు పనూడ వేలమంది ఇతిరత్రి వలిపోయారు 614 ఎకరాలు అరువేలమంది పాసులోకి తెచ్చారు చిత్తూరులో ఈ సాలు సుగాలీల నిమిత్తం 7 పాఠశాలలు అనంతపురంలో బాల్లు, కర్నూలులో ఒకటి పనిచేస్తున్నవి బిట్రగుంట పెటిల్మెంటులోని పాఠశాల, వైద్యాలయం పనిచేస్తున్నవి

మదరాసు, జనవరి 8: శ్రీ ఎస్ వి కృష్ణన్ అనే కమ్యూనిస్టును పోలీసులు 5 తేదీ సాయంత్రం అరెస్టు చేశారు వీరిగూడ అరెస్టు వారెంటు రెండు సంవత్సరాలుగా అమలులోవుంది

శ్రీ ఎ వెంకటాచలం (65) అధ్యక్షులు 6 వ తేదీన జనరల్ అస్పత్రిలో దివంగతులయారు

జనవరి 14 15, 16, 26 తేదీలు కన్నెమరా లైబ్రరికి కలవుదినములుగ ప్రకటించారు

జీకీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ ఆర్ కె సిద్ధార్థ కామన్‌వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్సు నిమిత్తం లండన్‌లో పదుతూ మదరాసువచ్చారు ప్రతినిధులలో మాట్లాడుతూ పూర్వచరిత్రనుబట్టి దేశంలో కాంగ్రెసు అధికారంలోకి రాకతప్పదని వారన్నారు సామాన్యజనం కాంగ్రెసుకే ఓటు చేస్తారని ఇంతవరకు వెల్లడియయిన ఫలితాల వల్ల అదివ్యక్తమవుతుందని అన్నారు

మదరాసు సెంట్రలు, ఎగ్మూరు, తిరుచిరాపల్లి, విజయవాడ, చెంగల్పట్టు, మైసూరు, మధురై, కోయంబత్తూరు, ఉదకమండలం, కూనూరు రైల్వేస్టేషనులలో జనవరి 1 నుండి పోర్టరులకు తలబరువుకు ఇవ్వబడినదిన కూలి 2 అణాలనుండి 4 అణాలకు పెంచినట్లు ప్రకటించారు

మదరాసు ధరలు

మదరాసు జనవరి 8

బంగారు వెండి వేదమధ్యాహ్నం 1 గంటకు వరకు 1 కిలోకు ఎడ్వర్డుబొమ్మ వేల్సుబొమ్మలోనివి రు 76 3 0 పెట్టాలంగారు తులం 107 8 0 మూస బంగారు 105 2 0 వీరువెండి తులం 100 4 (రెడ) 191 8 0 వెండి తులం 1-8 1 15 6

చేరుకొనగా (531 కొ 1-8 ఎక్సుబోసు గిడంగుల మెడిసిన్ వేల్సుబాక్సులో నమోదు)

గ్రీన్ వరకు	రు	176 177
కడలి పాకవరకు	రు	180 181
కీయంకగగూడా ఎక్సుపెల్లర్ బలో 3% (500 కొ) రెడ	రు	359 360
జనవరి	"	366 367
ఫిబ్రవరి		372 373
పెంగాయ మూడ (37½ కొనుగలం ఇచ్చు) కొలంబో వరకు	రు	36-8 9

పండ్లదార

పాకీ		88 14 9
హోప్పేలు (2 అంగరు)	రు	91-0-2
రోపాట్		97 13 7

రేడియో

జనవరి 10 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 మద్రాసు (బి) వరకు 7 30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥ మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠము రాష్ట్రపరిపాలన గవర్నర్ ప్రసంగం ఎ పట్టాభిరామ్ 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు భీమావదతులు కంట్రాక్టువదతి ప్రసంగం ఉదితనేవ ధైర్యము ప్రసంగం పాఠశాలాంతివరర్గ 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తూర్పు దేశాల బాలలు ప్రసంగం త్రక్షణ జనాబలు అదిపాలిత

సా॥ 5-30 గుమ బూరి వెంకటరమణమ్మ 5-50 మొదట్లలో రామమూర్తి వయొలిన్ 6 10 సాంఘిక ప్రసంగమను వాతావరణము 6 20 గీత మంజరి (బి) 6 30 గ్రామసుల కార్యక్రమం వసాయగోపి 'మారదేవం దర్శయ శరంగం మీరాబాయి ప్రకటనల శరణ వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామసుల కార్యక్రమం గీతావళి ఎస్ ఎస్ తారినాథ 7 30 సంగీత కచేరి 7 45 దినమణి అనపోతన జూపకమ రచన వి వెంకటేశ్వరరావు నిరసనీయ వద్ద వకనమను నే నెనరిని, తుపాంత్రం రచన బుచ్చిరాజు 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8 30 గుమ్మడూరి వెంకటరమణమ్మ 9 ఆంగ్లమున వా॥ 9 15 గీతావళి ఎస్ ఎస్ తారినాథ 9-30 మంగళం

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 వి హరిహరయ్యర్ 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠము రాష్ట్రపరిపాలన గవర్నర్ ప్రసంగం ఎ పట్టాభిరామ్ 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు భీమావదతులు కంట్రాక్టువదతి ప్రసంగం ఉదితనేవ ధైర్యము ప్రసంగం పాఠశాలాంతివరర్గ 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తూర్పు దేశాల బాలలు ప్రసంగం త్రక్షణ జనాబలు అదిపాలిత

సా॥ 5-30 గుమ బూరి వెంకటరమణమ్మ 5-50 మొదట్లలో రామమూర్తి వయొలిన్ 6 10 సాంఘిక ప్రసంగమను వాతావరణము 6 20 గీత మంజరి (బి) 6 30 గ్రామసుల కార్యక్రమం వసాయగోపి 'మారదేవం దర్శయ శరంగం మీరాబాయి ప్రకటనల శరణ వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామసుల కార్యక్రమం గీతావళి ఎస్ ఎస్ తారినాథ 7 30 సంగీత కచేరి 7 45 దినమణి అనపోతన జూపకమ రచన వి వెంకటేశ్వరరావు నిరసనీయ వద్ద వకనమను నే నెనరిని, తుపాంత్రం రచన బుచ్చిరాజు 8 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8 30 గుమ్మడూరి వెంకటరమణమ్మ 9 ఆంగ్లమున వా॥ 9 15 గీతావళి ఎస్ ఎస్ తారినాథ 9-30 మంగళం

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎస్ పి వసంత కోకిలం (బి) 7 30 (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 శాస్త్రీయ సంగీతం (బి) 1 30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీ సంగీతం (బి) 1 50 తెలుగున వా॥ 2 దివ్యశాలా నియమవిద్యాసంఘము 2 15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5 30 (ఎ) వరకు 6 30 వాద్యసమ్మేళనం (బి) 6 30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7 15 గ్రామసుల కార్యక్రమం 7 3 శాస్త్రీయ గ్రంథరచనల ప్రసంగం పై పద్మనాభస్వామి 7-45 గీతమంజరి (బి) 8 శ్రీరంగరాజన వదగేయాలు 8 15 (ఎ) వరకు 9 30 ఎ ఎస్ అనంతగోపాలా 10 నినిమాపాటలు (బి) 10 30 మంగళం

హైదరాబాద్

ఉ॥ తెలుగున వా॥ 7 15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 కి దక్షిణ